


శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ – సేవతో కైవల్యం

మాసపత్రిక

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**నేపథ్యం: పలికే దైవం – కోరే ఆచరణ**

సంపుటి: 02 సంచిక:1
27-July-2018

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా భోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు భోదించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail  చేయగలరు

**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/KatoraNiyamaPalana.mp3

**గురువు ఆజ్ఞను పాటించటంలో సడలింపు, మరుపు ఎలా వస్తుందో, ఆ నిర్లక్ష్యం నుండి బయటపడే మార్గమేదో, ఆ ప్రయత్నంలో స్వామి సహకారం ఎలా ఉంటుందో తెలుపుతున్నారు. ఆ సౌలభ్యంతో మనను సరిచేసుకోవటానికి శరణాగతి కుదరటానికి స్వామి ఇచ్చిన అనుభవాలను ఎలా మననం చేసుకొని కేవల శ్రద్ధతో ఉండాలో తెలుపుతున్నారు.**

**నమస్తే యోగి రాజేంద్ర దత్తాత్రేయ దయానిధే |        స్మృతి దేహిమాం రక్ష భక్తితే దేహిమే ధృడాం||**


ఓం

## శ్రీ సాయి సమాధి అనంతరం శ్రీ భరద్వాజ మాస్టారు తమ గురువైన శ్రీ సాయి మీద ఆధారపడిన విధానము:

శ్రీ  భరద్వాజ మాస్టర్ సత్యాన్వేషణ, శ్రీ సాయినాధుని సమాధి మందిరం వద్ద శ్రీ సాయి సజీవ విగ్రహం నుండి కలిగిన సమాధి అనుభూతితో పరిపూర్ణ మైనది.  మాస్టారు సాయినాధుని వద్ద  అనుభవం పొందే నాటికే  శ్రీ సాయి సమాధి స్థితులైనారు. అయితే శ్రీ సాయినాధుని వద్ద తనకు కలిగిన అనుభవము, వారి చరిత్ర,  జీవనము శ్రీ మాస్టార్ని అద్భుతంగా ఆకట్టుకున్న కారణంగా శ్రీ సాయినాధుని ఆశ్రయించి వారి ఆధ్యాత్మిక పయనం సాగించారు.  అంతేగాక మనందరికీ శ్రీ సాయినాధుని విశిష్టతను తెలిపి శ్రీ సాయినాధునిపై మరియు పూర్ణ మహాత్ములపై సమాధి అనంతరం ఎలా ఆధారపడవచ్చో  వివరిస్తూ " నూతన యుగానికి వినూత్న బోధన"  అను చివరి చాప్టర్లో మాస్టారు ఇలా అంటారు. **"శ్రీ సాయి సమాధి చెందారు.  మరి మనకు ఇప్పుడు మార్గం తెలిపేది ఎవరు?" అన్న ప్రశ్న ఎదురవుతుంది.  కానీ ఒక్కసారి భక్తుల అనుభవాలు శ్రద్ధగా పరిశీలిస్తే ఆయన మనకందించిన శాశ్వతమైన బాట ఏమో (*సాయి గురించి నిరంతరం చింతన చేయడమే ఉత్తమ సాధనమని*) అర్థం అవుతుంది.  దానిని శ్రద్ధతో విశ్వాసంతో అనుసరించడమే మన కర్తవ్యం.  అదే  నిష్ఠ, ఓరిమిని ఆయనకు సమర్పించడం"** అని చెబుతారు. అదే రీతి శ్రీ మాస్టర్ జీవిత పర్యంతం సాయినాధుని స్మరణ, వారిపై నిష్టతో ఆచరణ కొనసాగించారు.

శ్రీ మాస్టారికి ప్రత్యేక సందేశం అవసరమైన ప్రతిసారీ శ్రీ సాయినాధునికి  సంపూర్ణ శరణాగతి చేసి ఎలా ఆచరించారో మనకు మార్గదర్శకం.  కొన్ని  విశేష సందర్భాలలో ఇతర వ్యక్తులపై కాక పూర్ణ  గురు స్వరూపులైన సాయినాధుని నుండి ఎలా సందేశం పొందారో,  దానిని ఆచరించే మార్గంలో ఎన్ని కష్టనష్టాలు ఇబ్బందులు వచ్చినా, మాస్టర్ వహించిన నిష్ఠ  ఎంతటిదో  " అమృత లేఖావళి" లోని కొన్ని letter ల లో చూడవచ్చు. అది హృదయగతం చేసుకొని గుర్తుంచుకుంటే మనకు ఆచరణ సౌలభ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

లభిస్తుంది. మనం వివిధ పరిస్థితులలో గురువుపై ఆధార పడుతున్నాము అనుకుంటూనే ఎలా నడచుకుంటామో గురువక్య అనుసరణ పై ఎంతటి విశ్వాసం ఉండాలో సరి చూసుకోవటానికి కుదురుతుంది.

**వివాహం చేసుకోవటం**: శ్రీ మాస్టారు పాకలపాటి గురువుగారి ఆదేశాన్ననుసరించి వివాహం చేసుకోవడం తన ఆధ్యాత్మిక మార్గానికి సహకారి, అన్న సందేశం మరో సారి సరి చూసుకోవటం కోసం శ్రీ సాయినాధుని వద్ద షిరిడిలో దీక్ష చేశారు. శ్రీ సాయినాధుని సందేశం, శ్రీ పాకలపాటి గురువుగారి మాటకు వేరుకాదని నిదర్శనం పొందారు. ఆ పై ఇష్టాయిష్టాలకు విలువనివ్వక శ్రీ సాయినాధుని సందేశాన్ని అనుసరించి వివాహం చేసుకున్నారు. వివాహం అయిన 10 సంవత్సరాల లోపే అమ్మగారికి అనారోగ్యమైతే మాష్టారు ఎంతో జాగ్రత్తగా చూసుకోవటం చేసారు తప్ప ఏనాడూ సాయిబాబా మీద నిష్టూరమాడలేదు. అమ్మగారు కూడా మాస్టారుగారికి తగ్గట్లు ఏనాడూ తమ ఆరోగ్యం తగ్గించాలని పారాయణలు చేయలేదు. కానీ నిరంతరం మాస్టారి మీద, సాయినాధుని మీద ధ్యాస. అందుకే అమ్మగారు, భరద్వాజ మాస్టారు లోకానికి శ్రీ లక్ష్మీ నారాయణులు అయ్యారు.


**గ్రంధ రచన** : “pen is a mighty investment’ అన్న సాయి ఆదేశాన్ని అనుసరించి సాయి లీల బోధన, రచన, వ్యాసంగాలు నిరంతరం కొనసాగించారు. అలా చేయడంలో ఆర్ధికంగా, సామాజికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బాబా సందేశాన్ని శంకించడం కానీ, వెనుతిరగడం కానీ చేయక, వారి మార్గం నుండి చలించక, ఉత్తమ భక్తుడు ఏ రీతి గురువాజ్ఞను ఇష్టా ఇష్టాలకు అతీతంగా ప్రేమ, సంతృప్తితో స్వీకరించి సేవ చేయాలో ఆచరించి చూపారు.

**విద్యానగర్ నుండి ఒంగోలు వెళ్ళటం**: అదేరీతి విద్యానగర్లో ఎన్నో విపరీత పరిస్థితులు ఎదురైనప్పుడు సాయి సందేశం కొరకై చిత్రమైన విధంగా శరణాగతి చెంది వారి సందేశానికి తన ఇష్టాయిష్టాలతో, ఇతరుల అభిప్రాయాలతో సంబంధం లేకుండా కట్టుబడి ఒంగోలు తరలివెళ్లారు. ఒంగోలు వెళ్లాక సరైన ఇల్లు దొరకక, పురిటి బిడ్డ తో ఎవరూ ఊహించనైనా లేని పరిస్థితులు ఎదురైనా శ్రీ సాయి సందేశాన్ని సందేహించలేదు. రచన, సత్ సంగ ప్రచారంలో, సాధనలో వెనుకంజ వేయక అమృతతుల్యమైన “ సాయి ప్రబోదామృతం” మనకందరికీ అందించి సచ్చిష్యుడు గురువాజ్ఞను ఎంత తృప్తి, ఉత్సాహాలతో పాటించాలో ఆచరణాత్మక వివరణ చేశారు. మనకు కొద్ది కష్టమైనా లేదా అట్టి ,లేదా ఇష్టం కాని ఆదేశం దైవ పరంగా వచ్చినా ,పరిస్థితి మనకు కలిగినా మనం ఎంత సంతృప్తిగా ఉంటామోఅట్టి పరిస్థితులలో మనం ధర్మా చరణ కు లేదా దైవ పరంగా వచ్చిన ఆదేశ పాలనకు , ఇవ్వగలమో మనమే ఆలోచించుకొని ముం ,స్థానం ఇస్తామో మన జీవితంలో ఎంతదుకు సాగుదాం .

**విద్యానగర్ లో మందిర నిర్మాణం**: విద్యానగర్ లో శ్రీ షిరిడి సాయిబాబా మందిర నిర్మాణానికి అనువయిన స్థలం నిర్ణయించే విషయమై శ్రీ భరద్వాజ మాస్టారు letter ద్వారా శ్రీ పూర్ణానంద స్వామి సందేశం అడుగుతారు. కానీ త్వరగా నిర్ణయించ వలసిన అవసరం ఏర్పడి సర్వ ప్రేరణాధికారి అయిన శ్రీ సాయిని విద్యానగర్ మందిర సత్సంగ సభ్యులచే నిర్ణయించమని ప్రార్ధిస్తారు. అంతకు ముందు శ్రీ రంగన్నబాబు గారు విద్యానగర్ వచ్చినప్పుడు ఒక ప్రదేశం చూపి ఇక్కడ ఆలయం వెలుస్తుంది అంటారు. చిత్రమేమంటే ఆ స్థలమే విద్యానగర్ సత్సంగ సభ్యులందరూ ఏకగ్రీవంగా నిర్ణయిస్తారు. ఇంకా చిత్రమేమంటే ఎక్కడో ఉన్న శ్రీ పూర్ణానంద స్వామి వారు కూడా ఆ స్థలాన్నే నిర్ణయిస్తారు. శ్రీ **మాస్టారికి వీరందరి ద్వారా పలికేది సాయినాధుడే అన్న దానిపై ఎంతటి విశ్వాసం లేకుంటే ఇలా అడగగలరు.** ఇంక ఎంతటి శరణాగతి, ఈ జగత్తంతటినీ సాయి రూపంగా చూడటం లేకుంటే ఈ మూడు నిర్ణయాలు సాయి నిర్ణయాలుగా ఏకీభవించడం జరుగుతుంది? మనమే గ్రహించుకోవాలి.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

విద్యానగర్ లో అనుకోని గలాటాలు జరిగినప్పుడు శ్రీ భరద్వాజ మాస్టారు శ్రీ సాయి పై ఎలా ఆధారపడి సందేశం ఎలా పొందారో ఆ సందేశం ఎలా పాటించారో, ఆ ఆచరణ నుండి మనం గ్రహించ వలసినది ఏమో లేఖల సెక్షన్ లో శ్రీ సార్ వ్రాసిన letter లో వివరంగా చూడవచ్చు.

**<u>శ్రీ స్వామి సమాధి అనంతరం శ్రీ సార్ శ్రీ స్వామి మీద అధాపడిన విధానము:</u>**

శ్రీ సుబ్బరామయ్య సార్ సమాధికి ముందు శ్రీ మాస్టారు, శ్రీ వెంకయ్య స్వామి వద్ద పొందిన అద్భుత అనుభవాలను పురస్కరించుకొని వారి జీవిత విధానాన్ని, ఆచరణను మలచుకొన్నారు. వారి సమాధి అనంతరము కూడా శ్రీ స్వామిపై ఆధారపడడం లో కానీ, గురుసేవ లో కాని ఎట్టి సడలింపు లేక, మరింతగా శరణాగతి చెంది జీవించారు. శ్రీ భరద్వాజ మాష్టారి ఆచరణ నుండి, శ్రీ వెంకయ్య స్వామి వారి జీవిత విధానం నుండి, భక్తుల సేవ సాంగత్యం లోని ఔన్నత్యం మొదలైనవన్నీ ఎంతో హృదయగతం చేసుకుని గురుస్మరణ, సేవ, సాంగత్యంలోనే జీవిత పర్యంతం గడిపారు. శ్రీ స్వామి భౌతికంగా ఉన్నప్పుడే ఆదేశించిన ఆహార నియమాన్ని శ్రీ స్వామివారు సమాధి చెందిన తర్వాత కూడా సద్గురువుపై పూర్ణ విశ్వాసం తో ఎలా పాటించారో, ఆ ఆదేశాలను పాటించడం లో స్వామిపై ఆధారపడితే సద్గురువు దివ్యానుభావాలు ఇస్తూ ఎలా నడిపిస్తారో అనుభవ పూర్వకంగా తెలియపరిచారు. సర్వజ్ఞుడు, కాలరహితుడు, పిలిచిన పలికే దైవంపై, గురువుపై ఎల్లప్పుడూ, సమాధి అనంతరం కూడా వహించవలసిన నిష్ట మనకు గుర్తింపు కలిగించేలా ఆచరణాత్మక బోధ చేస్తారు.


**<u>సమాధి అనంతరం సద్గురువు ఆదేశం పై నిష్ఠ - నియమపాలన :</u>**

- ప్రతిరోజు 50 కిలో మీటర్లు ప్రయాణం చేసి ఉద్యోగ ధర్మం నిర్వహించి రాత్రి నిద్రకి గొలగమూడి రావటం కానీ, కనీస వసతులు లేని గొలగమూడిలో నివాసం ఉండడం కానీ, విశేష వ్యయ, ప్రయాసలకు ఓర్చి స్వామి లీలల సేకరణ, పుస్తక ప్రచురణ ఇవన్నీ ఉత్తమ గురుసేవగా భావించి స్వీకరించి పాటించారు. కానీ దేనికి వెరవలేదు.
- చెయ్యి విరిగినప్పుడు, కాలు విరిగినప్పుడు సైతం స్వామి స్వప్నములో ఇచ్చిన ఆదేశమైన ”కోనేరు దాటితే గాడిదతో సమానం“ పాటిస్తూ స్వామికి సంపూర్ణంగా శరణాగతి చేశారు. విరిగిన చేయి ఏ వైద్యమూ లేకనే కట్టుకుంది. విరిగిన కాలును బాగుచేయటానికి పుత్తూరు డాక్టర్ ను స్వామే రప్పించి వైద్యం చేయించారు.
- శ్రీ స్వామి, శ్రీ సాయి మొదలగు సమాధి స్థితులైన మహాత్ములపై ఆధారపడతలచుకునే మనందరికీ కష్ట నష్టాలకు, పరిస్థితులకూ, ఇష్టాయిష్టాలకు ప్రతి చిన్న సాకుకు మనసు మరల మరల మార్చుకునే అల్పబుద్ధి మాని వారి ఆదేశాల ఆచరణ, బోధలను అనుసరించటకు ఎంతటి పట్టుదలశ్రద్ధ , విశ్వాసం ఉండాలో ఈ సన్నివేశాలు బోధిస్తున్నాయి.

**<u>శ్రీ సాయి / స్వామి సందేశం కై ఉండవలసిన శ్రద్ధ – సందేశం పై విశ్వాసము, నిష్ఠ:</u>**

శ్రీ స్వామివారి నుండి కానీ శ్రీ సాయి నుండి కానీ సందేశం కోరిన ప్రత్యేక సన్నివేశాల్లో కూడా ఏ రీతి శ్రద్ధ తో అడగాలో, విశ్వాసం తో నడుచుకోవాలో ఈ క్రింది సంఘటనలు తెలుపుతున్నాయి.

- శ్రీ సాయినాథుని వద్ద వారి అబ్బాయి శేషయ్య విషయమై దీక్ష చేయగా “శుశ్రూష జన్మిస్తుంది” అన్న సందేశం లభించింది. శ్రీ స్వామి, శ్రీ మాష్టారు కూడా ప్రసాదించిన ఆశీస్సుల మేరకు శేషయ్య సార్ కి, అమ్మగారికి సేవ చేయడం మనం ఇప్పటికి చూస్తాము. అయితే లౌకికమైన మనం ఊహించే మార్పు అతనిలో కానరాదు. కానీ శ్రీ సార్ గురువు పై వహించిన నిష్ఠ,


శ్రీ షిర్డీ సాయిబాబా

శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్

శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి

శ్రీ దర్గాస్వామి

విశ్వాసాల వల్ల ఆ చింతలోనే జీవితాంతం గడపక, శ్రీ స్వామి సేవ లోనే సమయము, ధనము వెచ్చిస్తూ వచ్చారు. ఇది మనం శ్రద్ధగా గుర్తించాలి. మనం గురువును, దైవాన్నీ ఆశ్రయించినా కూడా వారు కృపతో ప్రసాదించిన దానికి తృప్తి పడక, అసంతృప్తి లోనే జీవితమంతా వ్యర్ధ ప్రయత్నాలతో గడుపుతూ ఉండటం మనందరికీ అలవాటు. అట్లా కాక తగు ప్రయత్నం మాత్రం చేసి, వారి సందేశం ఆశీస్సులకు, ప్రసాదించిన పరిస్థితికి తృప్తి చెంది కృతజ్ఞతతో శ్రద్ధతో గురు సేవ చేసి మన జీవితాలు ధన్యం చేసుకోమని శ్రీ సార్ చెప్పకనే చెప్పి హెచ్చరిస్తున్నారు.

స్వామి సందేశాన్ని అనుసరించి స్వామి పై ఆధారపడే తరుణంలో శ్రీ స్వామి సమాధి వద్ద చీట్లు వేయడం, తనను ఆశ్రయించిన వారికి కూడా కొన్ని సందర్భాలలో చీటీలు ద్వారా స్వామిని అడగడం కూడా కద్దు. అలాంటి సన్నివేశాలలో శ్రీ సార్ ఎలా వ్యవహరించే వారో, నడిపించేవారో చూస్తే మనం సరైన రీతి నడచు కొనుటకు మార్గం దొరుకుతుంది.

- **శ్రీ సాయిమాస్టర్ సమ్మేళనం** అప్పుడు గొలగమూడిలో ఎక్కడ జరపాలి అన్న విచికిత్స రాగా, నాలుగైదు అనువైన ప్రదేశాలు చూసి వానిలో ఏ ప్రదేశంలో జరపాలి అనే విషయమై శ్రీ స్వామివారిని అడుగుతూ చీటీలు పెట్టారు. ఒక గంట ప్రదక్షిణలు తరువాత సార్ చీటీలు తీసేవారు. శ్రీ సాయినికేతన్ స్కూల్ ఆవరణలో పెట్టమని శ్రీ స్వామి ఆదేశం వచ్చింది. ఆ ప్రదేశంలో సమ్మేళనం నిర్వహణలో ఎన్నో కష్ట నష్టాలు వచ్చినా స్వామి ఆదేశం తను శంకించడం కానీ, సడలించడం కానీ చేయలేదు. చిత్రమైన విధంగా ఆ స్థలానికి దగ్గరలోనే కళ్యాణ మందిరం, ఆ సమయానికి సిద్ధమై భక్తులకు అన్న వసతికి సహకరించేట్లు జరిగింది. అంతేగాక 2007లో సార్ కాలు విరిగింది. విరిగిన కాలుతో చేయగలనా లేదా అనే ఆలోచనే లేదు. భరద్వాజ మాస్టారే కార్యక్రమం అంతా చేయిస్తున్నారు. అందుకని కాలు విరిగి మంచంలో పడ్డ సార్ నిరంతరం మాస్టారి ప్రవచనాలు విని వాటిలో ఏవి స్పష్టంగా ఉన్నాయో చూసి సమ్మేళనంలో ఆ ప్రవచనాలను పెట్టించి మాస్టారి సన్నిధిని అనుభవింపచేసారు. స్వామి ఆదేశం అయ్యాక కష్టమైన, నష్టమైన లేక సజావుగా ఎంతో గొప్పగా జరిగినా వాటిపై దృష్టి ఉంచక కేవలం స్వామి సేవగా, గురు సేవగా, పైగా కర్మయోగి గాను ఆచరిస్తూ ఆ పరిస్థితులన్నీ స్వామి ఆశీస్సులుగా ఎలా స్వీకరించి నడుచుకోవాలో ఆచరించి చూపారు. మనం కూడా స్వామిపై ఆధారపడేటప్పుడు ఉండవలసిన శ్రద్ధ, స్వామి ఆదేశానుసారం ఆచరించేటప్పుడు వచ్చే మేలుకు లేదా కష్టనష్టాలకు అతీతంగా వారి ఆజ్ఞలను ఎలా పరిపూర్ణ విశ్వాసంతో ఆచరించాలో బోధిస్తున్నారు. ఇది సులభమేమీ కాదు అన్న విషయం మనందరికీ తెలిసినదే. నియమ పాలనలో కానీ, దీక్ష, చీటిల ద్వారా స్వామి ఆదేశం లో కానీ, స్వప్న సందేశం, ధర్మబద్ధమైన ఆచరణలలో కానీ ఉండవలసిన విశ్వాసం, శ్రద్ధ గుర్తుంచుకుని నడుచుకోవాలి.
- బెంగుళూరు లో Masters చదువుకొనేటప్పుడు రవి అనే అతను, 'Masters తర్వాత PhD ఇండియాలో చేయటమా, లేక abroad లో చేయాలా అని తేల్చుకోలేక, స్వామి వద్ద చీటీలు వేసి స్వామివారి నిర్ణయానికై' అడిగాడు. Abroad లో చేయమని స్వామి సందేశంగా చీటి వచ్చింది. కాని Masters అయిపోయే సమయానికి abroad లో ఎక్కడా PhD కి సీటు రాలేదు. పైగా India లోని వాళ్ళ ప్రొఫెసర్ మంచి ప్రోజెక్ట్ లో PhD చేయటానికి అవకాశం అడగకనే ఇచ్చారు. ఇంక abroad లో PhD సీట్ వచ్చే అవకాశాలు కూడా ఏమి కనపడటం లేదు. అందుకని సార్‌తో ఈ విషయం ప్రస్తావించి ఇచ్చటి PhD ని accept చేయవచ్చా అని అడిగాడు. సార్ ఒకే మాట అన్నారు: "**వెంకయ్య స్వామి abroad లో చేయమన్నాక, అలాకాకుండా ఇక్కడ అవకాశం వచ్చింది కదా అని చేస్తే మనకు పుట్టగతులు ఉండవు**". (స్వామివారు మనలను చీటీలు వేసి, వారి నిర్ణయమేమిటో తెలుసుకుని, ఆ నిర్ణయం ప్రకారమే మనలను నడుచుకోమని చెప్పలేదు కదా! మనకై మనమే, మనకు ఏది శ్రేయస్కరమో తెలియజేయమని స్వామివారిని చీటీల ద్వారా ప్రార్థించాము. అప్పుడు వారు మనపై కరుణతో ఇచ్చిన







ఆదేశాన్ని కాదని, మనకు తోచినట్లు చేస్తే  పుట్టగతులు ఉండవు.)  ఆ మాటతో ఇంక ఆ ఆలోచనసే విరమించుకున్నాడు. మనకు PhD చేసే యోగ్యత లేదు. స్వామి అలా చెప్పితే బాధ పడతానని ఇలా చెప్పారు అనుకొని సద్దుకున్నాడు.  తరువాత job వస్తే మరు సంవత్సరం వరకు PhD option లేకపోవటంతో PhD ఆశ వదులుకుని జాబ్‌లో join అయ్యాడు. కాని ఎవరూ ఊహించని రీతిలో  Switzerland లో మంచి యూనివర్సిటీ లో మరు సంవత్సరం PhDకి అవకాశం వచ్చింది. PhD సంగతి ఎలా ఉన్నా స్వామి మాట జవదాటిన పాపం తన లెక్కలోకి పడకుండా చాల క్లిష్టమైన సమయంలో శ్రీ సార్ మాటే శ్రీరామరక్షయై కాపాడింది. జీవితాంతం, నేను తప్పు చేసాను, స్వామివారి ఆదేశాన్ని అడిగి కూడా, వారి మాటను ఖాతరు చేయకుండా,  నాకు తోచినట్లు నేను చేసాను అనే అపరాధ భావం నుండి కాపాడటమే కాక, స్వామి మాట జరగలేదు అనే తప్పుడు నిర్ణయానికి రాకుండా కూడా కాపాడారు. చీటీలు వేయటం ద్వారా స్వామిని సందేశం అడగటం చాలా సులభము, పైకి చూడటానికి ఇది చిన్న పిల్లల ఆటలానే వున్నా, దాని వెనుక వుండ వలసిన విశ్వాసం, నిష్ఠ, ఒకసారి స్వామి తమ ఆదేశాన్ని తెలియజేసిన తరువాత, ఆ ఆదేశాన్ని అమలుపరచడంలో ఉండ వలసిన పూనిక సార్ లాంటి మహాత్ముల మాటలు, సాంగత్యము, గైడెన్స్ వల్లనే కొంతైనా తెలియగలదు.

**మహాత్ముల ఆదేశాలను/సందేశాలను ఆచరణ లో సులువెరిగి సాధన – శరణాగతి :**

ఆచరణలో   సులువు ఎరిగి సాధన చేస్తే మార్గాన్ని కూడా సార్ బోధించేవారు.

- శ్రీ మాస్టారి వద్ద ఏదైనా సాధన చెప్పమని ఒక అతను పట్టు పట్టగా అతనికి మాస్టారు ఒక చెట్టు క్రింద 24 గంటలు ధ్యానం చేస్తూ ఉండమని ఆదేశమిచ్చారు.  వెళ్లి చూడగా ఆ చెట్టు చుట్టు  ఎన్నో చీమలు ఉన్నాయి.  అతను ఈ చీమల మధ్య ధ్యానం చేయడం వల్ల కాదని నిష్క్రమిస్తాడు.  శ్రీ సార్ ఇది వివరిస్తూ శ్రీ మాస్టారి మాటను, గురువాజ్ఞను ఎలాగైనా పాటించాలి అన్న పట్టుదల, విశ్వాసం  ఉంటే  తగిన మార్గం అదే  భోధ పడేది.  నిజంగా మాస్టరు చెప్పినట్టు చేయాలను కుంటే చీమల మందు కొనుక్కొచ్చి అచ్చట చల్లి తర్వాత ధ్యానం చేయవచ్చు.  అంతే కానీ ఏమిటి  ఇలా చెప్పారు ? అని వెళ్లిపోవడం విశ్వాసం శ్రద్ధ లేకపోవడం గా చెప్పారు.
- అలానే సార్ కు ఆహారం నియమం  చేస్తున్నా మలబద్ధకం చాలా ఇబ్బందిగా ఉండేది. శరీరం హుషారుగా ఉండి స్వామి సేవ తృప్తిగా చేయుటకై  ఎన్నో ప్రయత్నాలు చేసేవారు.  అలా అని “గొలగమూడి కోనేరు  దాటితే  గాడిద తో సమానం” అన్న స్వామి ఆజ్ఞను మాత్రం మీరేవారు కాదు.  గొలగమూడి లో వైద్య వసతి లేదు.  కానీ ఆహారంలో ఎన్నో మార్పులు చేసి చూసేవారు. అరటిపండు మోతాదులో వాడేవారు. ఎండు ద్రాక్ష, ఖర్జూరం మొదలైనవి ఖర్చు అయినా, తగు విధంగా వాడేవారు.  ఆహారం నియమం  కానీ- స్వామి సేవ కాని సడలించడం చేసేవారు కాదు. ఉదయం రెండు గంటలకు లేచి పూజకు వెళ్ళడం  కానీ, మరే గురు సేవ లో కానీ లోపం చేయలేదు.  స్వామి మలబద్ధకం నివారణకు తగిన ఆకుకూర సూచించగా మిగిలినవన్నీ వదిలి, రుచికి ప్రాధాన్యం ఇవ్వక సంవత్సరాల తరబడి ఆ ఆకుకూరను ఆస్వాదిస్తూసాధన సాగించారు. ప్రతి చిన్న సాకు కు  లేదా అడ్డంకికి గురుసేవ, (ధర్మా) ఆచరణ నుండి వైదొలగకుండా, గురుభోధ, ఆజ్ఞ లేదా, దైవం ద్వారా మనకు వచ్చిన సందేశాన్ని ఎలా పూర్ణ, శ్రద్ధ విశ్వాసము విశేష ప్రయత్నం తో పాటించాలో సార్ ఆచరణ తెలుపుతుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**సందేశం లేకనే నడిపించే గురు కృప – జీవిత విధానం ద్వారా (అర్హత) శరణాగతి:**

శ్రీ సార్ జీవిత సంఘటనలను పరిశీలిస్తే మరో ముఖ్య సూత్రం అవగత మవుతుంది. సద్గురు సేవకు అంకితమైన తర్వాత అతి కొద్ది సన్నివేశాలలో మాత్రమే ప్రత్యేకంగా స్వామిని దీక్ష చేసి కానీ చీట్లు ద్వారా కాని సందేశం అడిగినవి. నిరంతరం గురు సేవ మరింత హృదయ పూర్వకంగా, స్వామి కి తృప్తి కలిగేలా చేయడమే ధ్యేయమైనా శ్రీ సార్ ను చాలా క్లిష్ట పరిస్థితుల్లో శ్రీ స్వామి వారంతటవారే, పరిస్థితుల ద్వారా కానీ, అవసరమైనది సార్ కి తెలియకనే, అడగకనే చేయించడం ద్వారా కానీ మరెన్నో దివ్య రీతిలలో చేయించి సమకూర్చినవే ఎక్కువ. ఈ విషయం గురుస్తుతి లో సార్ వ్రాసుకున్న ఎన్నో లెక్కలేనన్ని అనుభవాలు, అనుగ్రహ సంఘటనలు నిదర్శనం. శ్రీ మాష్టారు ప్రత్యేకంగా భోధించేది మనం కేవలం స్వామికి, భగవంతుడికి తృప్తికరమైన రీతి జీవించడమే ముఖ్యమని, అట్టి వారికి గురువు, దైవం అడుగకనే అన్ని సమకూరుస్తూ ఉండటం, పిలచిన వెంటనే స్పష్టంగా పలకడం, అవసరమైంది చేయడం జరుగుతుంది అని తెలుపుతున్నారు. “మాస్టారి భోదామృతం” లోని “హాత్ దరున్ చలాల్” అనే అధ్యాయంలో వ్రాసిన ఎన్నో అనుభవాలు ఈ సత్యాన్ని తెలుపుతాయి. గురువును, దైవాన్ని శ్రద్ధగా సేవిస్తూ, ఆర్తితో వారి సందేశం కోసం ప్రార్థించిన భక్తుని వారు ఎలా అనుగ్రహించుకుండా ఉండగలరు? అన్నట్లు ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో సాయి లీలామృతం నుండి సార్ సందేశం అడగడం, ఆ పేజీలో తగు సందేశం లభించడం, దానికి తగ్గ పరిస్థితులు కల్పించడం, ప్రేరణ పెట్టి నడిపించడం మొ || జరిగిన సన్నివేశాలు చూడవచ్చు. మన శ్రద్ధ, విశ్వాసాలు అనుసరించి వారి సందేశం అందడం, తెలిసి, తెలియకనే పాటించడం జరుగుతుందని గుర్తించాలి. దానికి తగ్గ రీతి జీవించుటకు శ్రీ మాస్టారు, సార్ చెప్పిన విధంగా, వారి బోధలను, జీవిత సంఘటనలు హృదయగతం చేసుకోవడం, భగవంతుడు మనకిచ్చిన అనుభవాలను వ్రాసుకొని గుర్తు పెట్టుకొని మననం చేసుకోవడం, వారి శక్తి, ప్రేమ సర్వజ్ఞ తలను మరలా మరలా స్మరించి ఆ రీతి జీవించ యత్నించడం తప్పనిసరి. శ్రీ మాష్టారు “వెన్నెల పువ్వులు" లో సూచించిన విధంగా ఈ రీతి జీవిస్తూ వారి కృపను అనుభవించ గల శక్తిని, పిలవకనే వారిచే నడిపింపబడే జీవిత ఆచరణను ప్రసాదించమని ప్రార్థిద్దాం.

-మీ సాయి

**సార్ లేఖల నుండి సందేశం**

**ఆచరణాత్మక విధానాలలో ,బోధలలో భగవంతుడిపై : గురుపై ఆధార పడుటకు సార్ అవలంబించిన మార్గాలు ,**

స్వామి పై ఆధారపడటమే శ్రేయస్కరము :


కుమారుడు తను ఏ గ్రూపు తీసుకోవాలని అడిగాడు. మానవ మాతృలమైన మన ఆలోచనల కంటే సర్వజ్ఞులైన శ్రీ మాష్టరు గారు, సాయి, శ్రీ స్వామి వంటి మహనీయులు సలహా పొందడం మంచిది గదా? ఈ మహనీయులు పిలిచిన వెంటనే పలికేందుకు రెడీగా చూస్తున్నారు. వారు పిలిచినప్పుడు పలుకుతారనే విశ్వాసముంటే ఇక మనకు కొదువేముంది. మీరు ఈ విషయములో ఆ మహనీయుల సలహా పొందండి. ఈ బిడ్డలను మీరే నడిపించండి ప్రభూ. లోపభూయిష్టమైన మా మనసులను సంస్కరించు తండ్రీ అని ప్రార్థించండి.

అయితే సమాధి స్థితులైన మహాత్ముల పై ఆధారపడటం ఎలా ?

సార్ లెటర్ల ద్వారా వివిధ సన్నివేశాలలో వివిధ వ్యక్తులకు ఇచ్చిన సూచనలు ఇచ్చట చూడవచ్చు.

శాస్త్ర వాక్యమ్: ఆత్మ నిశ్చయం ,గురుర్ వాఖ్యం ,


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి
20-10-1999

పూజ్యపాదులు లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. నా మనసులో ఉన్నది వ్రాస్తున్నాను. తప్పులు మన్నించమనవి.

శ్రీ సాయి, శ్రీ మాష్టారుగారు వేరు కాదు. అసలు వారు ఎక్కడ ఉన్నారు? అందుగలడిందులేడని సందేహము వలదు అన్నట్లు ఉన్నారు. అన్నీ జీవుల హృదయాల్లో ఉన్నారు. మనకు తెలియకుండానే కొన్ని ఆలోచనలు జరిగిపోతాయి. కానీ ఆ ఆలోచనలు వారికి తెలియక పోవడం అసంభవం. వారు మన అంతరంగం నుండి నిరంతరం బోధిస్తున్నారు. ఆ బోధ విని ఆచరించడం నేర్పమని మనం వారిని హృదయపూర్వకంగా ప్రార్థించాలి. అంతేగాని ఇతరులనుండి సందేశాలు ఆశించడం నాకు ఇష్టంలేదు. ఎందుకంటే లోకం దృష్టిలో గొప్పవారు కావచ్చుకానీ మాష్టారి వరుపురాయికి నేటి గురువులు ఒక్కరు కూడా నిలువలేరు. ఇలాంటి గురువుల మాటలు సందేశాలుగా భావించడం తగునా అని నా ఆలోచన.

ప్రతి విషయానికి (1) శాస్త్రవాక్యం (2) గురోర్వాక్యం (3) ఆత్మ నిశ్చయం. ఈ మూడు ఏకీభవించాలని పెద్దలు చెప్పారు. ఎప్పుడైన మొదటి రెండూ ఒకదానితో ఒకటి ఏకీభవించకుంటే ఆత్మనిశ్చయాన్నే ఖాయపర్చుకోమన్నారు.

సద్గురువులు మాటే పరిగణలోకి తీసుకోవాలి కానీ ఇతరుల మాట కాదు.


1. ఎవరి సన్నిధిలో మనసు శాంతించి కాలగతి తెలియదో అది సద్గురు సన్నిధి.
2. మనం చెప్పకుండానే వారి సన్నిధిలో జరిగేందుకు వీలులేని వాటిని కోరినట్లయితే (మనసులో) ఆ కోరిక మనం చెప్పుకున్న కాలంలో తీర్చిన వారు సద్గురువులు.
3. సద్గురువులెవ్వరూ రోగాలకు కారణాలు చెప్పరు, రోగాలు తగ్గిస్తారు.
4. సద్గురువుల దృష్టిలో ధనమునకు ధాన్యపు గింజ కున్నంత విలువ కూడా ఉండదు.
5. గురువును ప్రశంశించని వాడు నిషిద్ధ గురువు
6. నియమాలు అక్కరలేదనే వారు సినిమాలు చూడవచ్చని చెప్పేవారు శ్రీ ఆచార్య భరద్వాజ గారి కంటే ఎంతో గొప్పగా తెలిసినవారని తలచాలి.
7. సర్వవ్యాపకత్వము, సర్వజ్ఞత్వము, సర్వసమర్థత్వం, ఆత్మ రక్షణ లేని వారు కూడా సద్గురువులుగా చెప్పబడి అవడం కలియుగ ధర్మం.

పై పరిధిలో మనం పయనించేటట్లు చేయమని శ్రీ మాష్టారిని ప్రార్థిద్దాం. హత్‌దరూన్ చలాల్ చేసేటట్లు దయచూడమని కన్నీటితో ప్రార్థిద్దాం.

నమస్కారములతో
పెసల సుబ్బరామయ్య



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

గొలగమూడి

పూజ్యులైన లక్ష్మిగారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. శ్రీ శాస్త్రి గారు రిప్లై కార్డు వ్రాశారు. అది చూచి నాలెటరు ద్వారా మీకు బాధ కలిగించానేమో అనుకున్నాను. కానీ మీరు వ్రాసిన కార్డు చూచి చాలా సంతోషమై మరలా తెగవ్రాస్తున్నాను. వ్రాయాలనిపిస్తుంది. నేనేమి చేసేది. వ్రాయడమొక్కటే మార్గం. చేయడం చేయకపోవడం మన చేతులలో ఉందనుకుంటున్నారా? ఈ వాక్యాన్ని విమర్శిస్తే అర్థం సరిగా బోధపడదు. ఎవరి లెవెల్‌లో వారికి సమాధనం ఉంటుంది. మీకు మీరు వంచన చేసుకోలేదు. ఇతరులను వంచించలేదు. "వంచన" అనే పదం చాలా అర్థవంతమైనది. ఏదైనాకోరి ఇతరులను మోసం చేయడం అనే అర్థమే అందుకు తగిన అర్థము. మీరు ఎవ్వరి నుంచి ఏమీ కోరలేదు. మీరు చేసింది, చేస్తున్నది, చేయవలసినది పవిత్రమైన నిష్కామకర్మ. దానితో శ్రీ మాష్టారి అభీష్టాన్ని అంటే సత్సంగం చేయడం అనే ఆజ్ఞను పాటిస్తున్నారు. అందుకే మీకు ట్రినిటీ యొక్క ఆశీస్సులు లభించాయి. ట్రినిటీ అంటే ముగ్గురు మహనీయులు.

సత్సంగం చేయబోయేముందు వారికి హృదయ పూర్వకంగా నమస్కరించి మీ ద్వారా వారిని మాట్లాడమని చెప్పండి. ఆ మాటలు మనం మాట్లాడాము అనుకుంటే చిక్కుకు పోతాము. వారే మాట్లాడరు, మాట్లాడించారు అనుకుంటే ఆ కాలం వారి సేవకిచ్చినందుకు సంతోషం మిగలాలి.

నా వరకూ నాకు ఒకటనిపిస్తుంది. ఎవరినీ ఏమీ అడగ నవసరంలేదని. ఎందుకంటే ఆ ముగ్గురి కంటే సమర్థు లెవరు? వారు సర్వసమర్థులై మనకు నిరంతరము బోధచేస్తుంటే మనం ఆ బోధను విని హృదయగతం చేసుకోవాలి, ఆచరించాలి. హృదయగతం కాకుంటే ఆచరించలేకుంటే వారినే ప్రార్థించాలి.

1. శాస్త్రవాక్యం
2. గురువాక్యం
3. తృతీయం ఆత్మ నిశ్చయం

సామాన్యంగా ఈ మూడు ఒక్కటిగానే ఉంటాయి. ఎప్పుడైనా ఏవి విబేధించినా ఆత్మ నిశ్చయమే ఫయినల్‌గా తీసుకోమని పెద్దల వాక్యం.

నేను మూర్ఖుడనే అయితే ఈ ముగ్గురెందుకున్నట్లు. వీరి సమర్థత్వమేమైంది ? మన ద్వారా వారు చేసేదంతా మన మంచికే.

ఉదాసీనో గతవ్యధ:

Don't think of the past

సర్వారంభ పరిత్యాగీ యోమద్భక్తసమేప్రియ:

Don't plan for future

so

Live at the present (master)

**<u>పుస్తకం ద్వారా సందేశం :</u>**

గొలగమూడి
25-03-1999


పూజ్యులైన శ్రీమతి G. లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు.

మీరు వ్రాసిన లెటరు చేరినది. ఎన్నాళ్ళుగా ఉంటున్నారు? ఈవిధంగానైనా తమరు శ్రీ నాంపల్లి బాబా గారిని దర్శిస్తున్నారు. చాలా సంతోషం. వేసవి సెలవల్లో నైనా శ్రీ స్వామి వారి దర్శనానికి ఒకసారి గొలగమూడికి రండి. శ్రీ సాయి మాస్టర్ నిలయం చూడవచ్చు. శ్రీ మాస్టర్, శ్రీసాయి, శ్రీ స్వామివారి పటాలు పెట్టి అఖండ దీపం ఉంచాము. నిత్యం సాయంత్రం 6:30 నుండి 8:00 వరకు సత్ సంగమం.చాలా కొద్ది మందితో. ఎవ్వరూరాకుంటే ఇద్దరితో. ఎవ్వరినీ పిలవటం లేదు.మీలారేపా చరిత్ర చదువుతున్నాము.అది కాగానే శ్రీ సాయి ప్రభోధామృతం తర్వాత అవధూతామృతం శ్రీ మాస్టరికి నా మీద ఎంత దయో చూడండి. వారి నిలయాన్ని నిర్మించుకొని నా కొరకు నాదగ్గరుండి గైడ్ చేస్తున్నారు. కాని నేనే మొద్దుబారి కాలం వృధా చేస్తున్నాను. ఈమధ్య మూడు రోజులు మూడు సందేశాలిచ్చారు

తొలిరోజు - ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలి పోతారు.
రెండవ రోజు - మాయ ఎవ్వరినీ తనంతట తానుగా తనను అతిక్రమించనివ్వదు. నీ ప్రత్యేక ప్రయత్నము ద్వారా మాయను అతిక్రమించాలి.
3వ సారి - సద్ గురువును అక్కిరం వెంకటాామిరెడ్డి లాగా వెంబడిస్తే దైవదర్శనమే గాక భుక్తికి కూడా కొరత లేదు.

వారు నిత్య సత్యులని తన భక్తుల ఎదుట సర్వత్రా సర్వదా ఉన్నారని, పిలిచి పిలవక ముందే పలుకుతానని పై సందేశాల ద్వారా నిరూపించారు. వారిని ఏమీ కోరకుండా నిరంతరం నాకు తోడుగా ఉండి నన్ను మీ ఇష్టమొచ్చినట్లు నడపండి. ఏది ముందుకోరాలో ఏది వెనుక కోరాలో తెలియని బుద్ధిహీనుడను అని మాత్రం ప్రార్థన చేస్తున్నాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## గురు సందేశం ఆచరణలో ఉండ వలసిన శ్రద్ధ :

గొలగమూడి
26-07-2000

పూజ్య గురుబంధువు లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు, నిన్న "నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే" అన్నారు. ఈరోజు మరొక మహామంత్రం బోధించారు. "నీవు మనుషుల్లోకి పోయి వచ్చావు, నీవు పోసే జావ (సేవ) వద్దుపో అంటున్నారయ్య".

మనుషుల్లోకి పోవడమంటే - ఎవరిని గురించి ఏ ఆలోచన వచ్చినా (మంచిగానీ చెడుగానీ) నేను మనుషుల్లోకి పోయినట్లే గదా.

నా సేవ శ్రీ స్వామి వారు అంగీకరించాలంటే నేనూ ఈ పాడుమనసును ఎంత జాగ్రత్తగా వళ్ళు దగ్గర పెట్టుకొని పరిశుద్ధంగా ఉంచుకోవాలో గదా అని భయమేస్తుంది. నా మనసును పరిశుద్ధంగా ఉండేటట్లు ఉంచుకునే టట్లు నాకు సహాయము చేయమని ఆ మహనీయుని పాదపద్మముల కడ కన్నీటితో ప్రార్థిస్తున్నాను.

పూజ్య శ్రీ మాస్టారు గారు నీవు అనుక్షణమూ మృత్యువుకు దగ్గరవుతున్నావు. మృత్యువు నిన్ను అనుక్షణమూ మింగుతుంది. కప్పను పాము మింగినట్లు. ఏ క్షణాన మింగుడు పూర్తవుతుందో తెలియదు జాగ్రత్తగా.

ఇచ్చిన సదవకాశం సద్వినియోగ పరచుకో లేకుంటే బూడిదై రాలిపోతావు అని ఆదేశిస్తున్నారు. వారి అమృత మయమైన సలహాలు నిరంతరం ఈ మట్టి బుర్రకు గుర్తుండేటట్లు చేయమని వారిని కన్నీటితో ప్రార్థిస్తున్నారు. ఈలాంటి మాటలు మీలాంటి వారితో చెప్పుకుంటే నాకు ఉపశాంతి, ఆనందంగా ఉంటుంది.

నమస్తే
పె.సుబ్బరామయ్య.

శ్రీ స్వామి వారు ఇచ్చిన అద్భుత అభయాల్లో ఈ కొత్త సంవత్సరంలో నాకు బోధించింది "దారం తెగిపోకుండా చూచుకుంటే ఎప్పుడూ మీ దగ్గరే ఉంటుండొయ్యా" సాధనలు, చట్ట బండలూ, ఏమి వద్దని నా కనిపిస్తుంది. మీరు నన్ను పిచ్చి వాడనుకుంటారేమో ఫరవాలేదు. నేను 4వ తరగతిలో కూర్చోలేను. అంటే కేవలం ఆనందంగా ధ్యానించలేను. నిరంతరం గనుక 3 వ క్లాసులో అయినా అంటే నఖ, సిఖ పర్యంతరం నా రూపాన్ని నీ మనసులో నింపుకోమన్న శ్రీ సాయి ఆజ్ఞనయినా ఈ కొత్త సంవత్సరంలో పాటించాలని నిర్ణయించాను. 2వ క్లాసు లోలా చింతన, పారాయణ వగైరా, 1వ క్లాసు నామస్మరణ. రోజులో ఎప్పుడు ఏది చేయాలనిపిస్తే అది చేస్తుండడమే.

ఆలోచనాశ్రవంతిని అరికట్టడమే ధ్యేయంగా ఈ సంవత్సరం గడిపేటట్లు చేయమని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తున్నాను. అన్నీ చేసేది ఆయనే అని తెలుస్తూనే ఉంటుంది. వైరాగ్యం లేక. అందుకే అక్కిం వెంకటరామిరెడ్డి వలె స్వామిని అనుసరించమని శ్రీ మాష్టారు సంవత్సరం క్రిందట చెప్పారు. ఒక సంవత్సరం వృధాచేశాను. ఇప్పటికైనా తెలుసుకున్నాను. ఇది నిలిస్తే సరి లేకుంటే ఆ టీసిటీకి తిట్లు తప్పవు మరి వీరి సమర్థతేమయినట్లు? ఈ కొత్త సంవత్సరంలో స్పష్టంగా తెలుపుతున్నారు. ఇక ఆచరణొక్కటే మిగిలింది. ప్రతి ఆలోచన వెనుక ఎంతో అహంకారం దాగి ఉందో గదా ప్రభో.

ప్రతి ఆలోచన వెనుక ఎంతో అహంకారం దాగి ఉందో గదా ప్రభూ. ప్రతి ఆలోచనకు మూలం ఆశ, వ్యామోహం. కావాలి అనే కోరిక. సొంతానికి కాకున్నా నిష్కామ కర్మకైనా ఫలానా పని చేయాలి అనేది కూడా. ఈ ఆలోచనలకు మూలమే అవుతుంది. నాకు మాత్రం అనిపించేది ఒక్కటే. వీలుంటే నిష్కామకర్మ వారు చేయించినంత చేయడం. లేకుంటే ఆలోచనా స్రవంతి అరికట్టడమొక్కటే నిజంగా బాబా మన నుండి కోరే దక్షిణ అని అనిపిస్తుంది. అలా చేయకుంటే వెంటనే రోగం పెడుతున్నారు. అలా చేసిన రోజు రోగం ఉండదు. చెయ్యక మాయకు లొంగగానే రోగం. ఆలోచనా స్రవంతి రోగానికి కారణమని గుద్ది గుద్ది చెపుతున్నారు. శ్రీ స్వామి వారు శ్రీ బాబా గారు శ్రీ మాష్టారుగారు వేరు వేరు కాదని నిరూపించారు.


1. ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలిపోతావు.
2. మాయ ఎవ్వరినీ తనంత తానుగా తనను అతిక్రమించనీయదు. నీ ప్రత్యేక ప్రయత్నం అవసరం.
3. అక్కిం వెంకట రామిరెడ్డి లాగ స్వామిని వెంబడించు.

ఈ మూడు శ్రీ మాష్టారిచ్చిన ఆజ్ఞలు.

What do you mean by negligence of duty bleady idiot - అన్న శ్రీ స్వామి వారి ఆజ్ఞను కలుపుకొని ముందుకు సాగే శక్తినిమ్మని శ్రీ స్వామి వారిని ప్రార్థిస్తూ,

మీ
పెసల సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## స్వామిని చీటి ద్వారా సందేశం అడిగేటప్పుడు , తరువాత పాటించేటప్పుడు  ఉండవలసి న శ్రద్ధ:

గొలగమూడి
02-02-2001

అమ్మా నామీద మీరు అలకవహించినా, బాధ పడ్డా   ఈ కఠోర్రమైన సత్యాలు వ్రాయక మానలేను.

శ్రీ స్వామి వారి కిరీటానికి కొలతలు తెమ్మన్నారంట. మీకు బంగారం, వెండి, డబ్బు మొదలగు లౌకిక సంపదల పై ప్రీతి మాత్రమేగాక నావాళ్ళు, నా బందువులు అన్న విషయాలపై పూర్తిగా వ్యామోహం చావనిదే శాంతిరాదు. భగవంతుని అనుగ్రహం పొందలేరు. బొగ్గులు కడిగి వంట చేసుకునే స్వామి వారినే మీరు ఆదర్శంగా పెట్టుకోవడం మంచిది కాదని   నా స్వల్పబుద్ధికి తోస్తుంది.

మీరింతకు ముందు వెయ్యి లేక లక్షవత్తుల నోము నోయ్యాలని శ్రీ స్వామి దగ్గర చీట్లు వేశారు. గుర్తుందా అమ్మా! అప్పుడు పుస్తక ప్రచురణ చేయమన్నారు శ్రీ చల్లని స్వామి.   శ్రీ వెంకయ్య స్వామి వారు చెప్పిన మాటనే శ్రీ భరద్వాజ మాష్టరుగారు కూడా ఎవరెవరికి ఏమని చెప్పింది "నాకు తెలిసిన మాష్టారు" గ్రంధంలో 68, 69 పేజీలో వేశాము.   శ్రీ సాయినాధుడు అప్పుడు హేమాడ్‌పంతు గారిని, దాసగణు గారిని ప్రేరేపించి వ్రాయించ బట్టే ఈనాడు సాయి చరిత్ర చదివి పారాయణలు చేసి కోటాను కోట్లమంది శాంతి, తృప్తి, ఆనందము పొందుతున్నారు. శ్రీ మాష్టారు గారు మొదట సాయి లీలామృతం వ్రాసి ప్రింటు చేసే డబ్బు లేకుంటే సాయినాధుడు వారికి డబ్బు ఎలా ఇచ్చారో చదివాము (గుర్తు లేకుంటే నాకు వ్రాస్తే తిరుగ వ్రాస్తాను). శ్రీ వెంకయ్య స్వామి వారు నాద్వారా అవధూతలీల గ్రంధం, శ్రీ ధునివాలా దాదా చరిత్ర మిగిలిన ఆరు రకాల పుస్తకాలు, ఇంగ్లీషు రెండు పుస్తకాలు, జపాన్ భాషలో శ్రీ స్వామి వారి చరిత్ర ఎలా వచ్చిందో అనేక సార్లు మీకు చెప్పి ఉంటాను. మీరు శ్రీ స్వామి వారి దగ్గర చీట్లు వేస్తే పుస్తక ప్రచురణకని వచ్చింది. మీరు ( 5,000/- ) ఐదువేలు మాత్రం కాదనలేక పుస్తకప్రచురణకు పెట్టి మిగిలిన మొత్తం ఉంచుకొని కొంతకాలం గడిచాక తిరిగి నోము విషయం నన్నడిగారు.

మరలా పుస్తక ప్రచురణకని నేను చెపితే వీడు డబ్బు గుంజే ఆశబోతు అనుకుంటారు. నాకెందుకని - చేసుకోండి అన్నాను.

మొదట చీటీలు వేసిన మీకు తెలియదా అమ్మా   శ్రీ స్వామి వారి మాట గుడ్డిగా పాటించాలని.

ఆదిపోయింది - ఇప్పుడు మరలా కిరీటం ఎత్తుకున్నారు. ఈ కిరీటం ఎవరిని ఉద్ధరిస్తుంది. కిరీటం లేనప్పుడు శ్రీ స్వామి వారు ఎవ్వరికీ సహాయం చేయలేదా? ఈ వెండి బంగారు వ్యామోహం మీకు వదలనంతవరకు మీకు శాంతి రాదు తల్లీ. ఇంత పచ్చిగా వ్రాశానని నామీద అలిగినా నాకు చింతలేదు. శ్రీ వెంకయ్య స్వామి నాకు బాగు చేశాడు. ఆరోగ్యంగా ఉన్నాను అన్నారు. మరి వారు చెప్పిన మాట వినకుండా మీ ఇష్టమొచ్చినట్లు మీమీ వ్యామోహాలు తీర్చుకుంటూ శ్రీ స్వామి వారు నాకు శాంతి సుఖము తృప్తి అనుగ్రహించలేదే అని ఎన్ని మార్లు సంఖ్యా పరమైన పారాయణలు చేస్తే ఏమి? - యాంత్రికము, లాంఛన ప్రాయమైన పూజలు నోములు చేస్తే ఏమౌతుందమ్మా.

రకరకాల పుణ్య కర్మలున్నాయి, అన్నదానం, పూజ, నామస్మరణ, భజనలాంటివెన్నో ఉన్నాయి.

ఇతర జీవులకు మేలు చేస్తే లేక తలపెట్టినా పుణ్యకర్మ. ఇతర జీవులకు కీడు లేక హాని చేసినా హాని తలపెట్టినా పాప కర్మ అన్నారు, శ్రీ వేమన యోగి.

మానవుల బాధలకు కారణం వారి అజ్ఞానమేకదా. అజ్ఞానం వలన ఏదో పాప కర్మ చేసి దాని ఫలితం అనుభవించే టప్పుడు బాధపడుతున్నాము. ఇలాంటి బాధకు కారణమైన అజ్ఞానాన్ని తొలగించి, శాంతి, తృప్తి, ఆనందం అందించే గ్రంధ ప్రచురణ ఎంత గొప్పదో చెప్పలేము.

మరలా చీట్లువేస్తాము అంటే వేసుకోండి గానీ అది మంచిది గాదు. ఒకసారి వేసినప్పుడు వారిచ్చిన ఆదేశం ఆ వేసిన వారు జీవితాంతం పాటించగలగడమే మంచిది గాని చిన్న పిల్లల ఆటవలె మన మనసులో ఉన్న కోరిక నెరవేరినంతవరకు చీట్లు వేయడం సబబు కాదు.

కిరీటం కొలతలు ఇచ్చి అందులో భాగం అందుకోవడం నా కిష్టము లేదు తల్లీ. క్షమించండి. మీరే వచ్చిగాని మరొకరి ద్వారాగానీ కొలతలు తీసుకోండి.

చి|| వెంకటేశ్వరరావు సాయి కృప పుస్తకం పంపాడు. సార్‌గారికి నమస్కారములు.

నేనీ విధంగా కఠినాతి కఠినంగా వ్రాశానని అనుకోకండి. మనసులో ఉన్న మాట వ్రాయకుంటే అది కూడా పాపమే.

నమస్కారముతో
పెసల సుబ్బరామయ్య

గొలగమూడి

శ్రీ స్వామి వారి చెప్పినది ఎంత సత్యమో "ఆశపోతే అంతా పోతుందయ్యా". ఒక రోజు ఒకామె శ్రీ స్వామి వారి వద్ద చీట్లు వేసింది. అందులో తన ఆశకు భిన్నంగా చీటి వచ్చింది. శ్రీ స్వామి వారిని కాదనలేక చాలా స్వల్పంగా శ్రీ స్వామి ఆజ్ఞను నామమాత్రంగా నెరవేర్చి ఆ తర్వాత తన ఇష్టం నెరవేర్చుకుంది. ఇది ఎంత అపచారమో వారికి తెలియదు. అసలు చీట్లు పెట్టి ఆ మహనీయుని సలహాకోరడమెందుకు. తన అభీష్టమునకు భిన్నంగా వస్తే ఎలా అనే ఆలోచన ముందే ఉండాలి. తీరా వారాజ్ఞపించాక వారి మాట పాటించక పోవడం ఎంత అపచారం. మీరెప్పుడూ అలా చేయవద్దు.


పెసల సుబ్బరామయ్య

<u>భవిష్యత్తు ను గూర్చి స్వామి పై ఆధారపడటం లో శరణాగతి– ప్రార్థన ద్వారా పరిష్కారం :</u>

గొలగమూడి
14-08-2001

చిరంజీవి సాయికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదావుండాలని ప్రార్థిస్తూ P.S.R. వ్రాయడం. నీ లెటరు చేరింది. మనలో ఏ భావాలు వచ్చినా కార్యరూపం ధరించేది శ్రీ సాయి తీర్మానమే. గనుక నీ హృదయ పూర్వకమైన సేవా భావాన్ని అది కూడా శ్రీ సాయి సేవగా చేసే భాగ్యాన్ని కల్గించమని ప్రార్థించు సరిపోతుంది. నీవు వివరించిన వివరాలన్నీ నాకేదీ తెలియదు. సర్వం చేయించేది, మనలను నడిపించేది ఆ సద్గురుమూర్తే. నీ ఇష్టమే నెరవేరునట్లు చేయి ప్రభు అని హృదయపూర్వకంగా నమస్కరించుకో చాలు. మానసికమైన strain లేకుండా జీవితాన్ని happy గా సాగి పోయేటట్లు నడుచుకో. మేమంతా క్షేమము. నీవు క్షేమమని తలుస్తాను. శ్రీ స్వామి వారి కృప సదా నీకుండాలని ప్రార్థిస్తూ మీ
పెసల సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**దీక్ష ద్వారా సందేశం :**

ఉదా: ఒక సారి 2005 లో బోర్ వేయించాలని ఎక్కడ వేయించాలో తెల్పమని దీక్ష చేయబోయిన ముందు రోజు రాత్రి కలలో శ్రీ మహా విష్ణువు మౌల్డింగ్ దానిపై "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" అనే దివ్య సందేశం ఇవ్వటం గుర్చి వ్రాసిన letter ఇచ్చుట చూడ వచ్చు.

గొలగమూడి

27-7-05

డియర్ సాయి!

మొన్న నా స్వప్న సందేశం గుర్తుందా? బోరు విషయం, బావి లోతు చేయడమా అని దీక్ష చేయాలన్న రాత్రి-10 అడుగుల శ్రీమహావిష్ణువు మౌనం - ఆ మౌల్డింగ్ కుగల పూలహారంలో V పూలమాల **ఒకవైపు శ్రమతో సేవ, రెండవవైపు సేవతో కైవల్యం** అని స్పష్టంగా కనిపించింది. డొనేషన్స్ పుస్తకములో వెనుక ఆ వృత్తాంతమంతా వ్రాశాను. శ్రమ చేస్తేనే సేవ కాదన్నమాట. గనుక శ్రమించడం మన జంగా నీ చదువు చదవాలి, నేను పుస్తకాలు విక్రయము సత్సంగము విజిటర్స్ విషయాలలో శ్రమ చేయాలి. అలా చేస్తేనే మనం కైవల్యం పొందుటకు అర్హులమై ఉంటాము. శ్రమ చేయించేది ఆయనే అయినా శ్రమ చేసే రెడీ నెస్ మన దగ్గర ఉండాలా. సోమరితనం మానవుని ప్రథమ శత్రువు అంటారు మాస్టారు. అది దరిచేరకుండా మన శరీరాన్ని కంట్రోల్ లో పెట్టుకోవాలి. వ్యాయామం పొద్దు చాలా చక్కగా యుక్త ఆహార వ్యవహారాలు ఉండాలి.

పె. సు.

## సాధన– స్వామిని అడగటం:

గొలగమూడి
02-02-2001

పూజ్యగురు బంధువులైన శ్రీమతి లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. మీ లెటరు చేరినది, మీ లెటరు చాలా అమాయకంగా ఉంది.

శ్రీ స్వామి వారిని అడిగి నేను మీకు చెప్పడమేమిటమ్మ. ఆ కారుణ్య మూర్తి స్మృతి మాత్ర ప్రసన్నుడుగా అన్నీ జీవులలోను వెలిగి పోతుంటే నాకు చెప్పి మీకు చెప్పకుండా ఉంటారా అమ్మా.

అసలు నన్ను గొలగమూడి రమ్మంటావా ఇక్కడే ఉండమంటావా? అని అడగడం చాలా చాలా హేయమైనమాట. శ్రీ మాష్టారు షిరిడీ వెళ్ళేటప్పుడు గానీ, చీరాల స్వామి వారి దగ్గరకు వెళ్ళేటప్పుడు గానీ, శ్రీ వెంకయ్య స్వామి వారి దగ్గరకు వెళ్ళేటప్పుడు కానీ ఈ విధంగా వారిని అడిగి రమ్మంటేనే పోయ్యారా? వారిని ఆశ్రయించడమంటే అది మన అవసరము. మన శ్రద్ధ, ధ్యేయముపై మనకున్న పరిశుద్ధమైన శ్రద్ధ మాత్రమే. కేవలం పరమలౌకికులు అజ్ఞానులు అలా రమ్మంటావా, వద్దంటావా అని అడుగుతారు.


శ్రీ స్వామి వారి చరిత్రలో వారి నోటిగుండా స్వయంగా చెప్పిన మాటే మరచిపోయారా?

<u>పంట చేను వదలి పరిగ ఏరుకుంటావా?</u>

ఇదే మాటను శ్రీ మాష్టారుగారు మరొక విధంగా చెప్పారు. ఇంట్లో సాధన చేస్తే ఫలితం 1 రూ|| అదే గ్రామంలోని మందిరంలో చేస్తే అదే సాధనకు ఫలితం పది రూపాయలు. కాశీ, శ్రీశైలం, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాలలో అదే సాధన చేస్తే ఫలితం వందరూపాయలు, షిరిడి, గొలగమూడి, ఖాండ్వా లాంటి మహనీయుల సమాధుల దగ్గరగానీ శరీరంతో ఉండే మహనీయుల సన్నిధిలో గానీ అదే సాధన చేస్తే వచ్చే ఫలితం అనంతం అని చెప్పారు.

పంట చేను వదలి పరిగి ఏరుకోవడం అంటే అవధూత లీలలో శ్రీ మాష్టారు వ్రాసినదేమిటి?


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సద్గురు సన్నిధి పంటచేను సొంతం చేసుకోవడం. పరిగ ఏరుకోవడం అంటే పంటంతా రైతు తీసుకపోయాక కింద పడ్డ గింజలు ఏరుకోవడం. ఇంట్లో చేసే సాధన అంత స్వల్ప ఫలితమిస్తుందని చెప్పారు.

గొలగమూడి ప్రయాణం వలన, ఆహార నియమాల ఉల్లంగన వలన ఆరోగ్యంలో తేడా వచ్చిందని అని వ్రాశారు. ఇంట్లోనే ఉంటూ అన్నీ సక్రమంగా జరుగుతుంటే మీకెప్పుడూ అనారోగ్యం రాలేదా? బాగా ఆలోచించుకోండి? రాకన్ మానవు హాని, వృద్ధులు మహాఘోరారణ్యంబునన్ దాగినన్ అన్నారు. హాని అంటే అనారోగ్యమని తీసుకోవాలి. సత్యము కొరకు బాధ పడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు అన్నారు క్రీస్తు. శ్రీ స్వామి వారి దర్శనార్థం రావడం వల్లనే అలా అనారోగ్యమయిం దంటే చాలా మంచిది. ఎంతో ప్రారబ్ధం క్షాళనమైందని అర్థం.

శ్రీ స్వామి వారి దగ్గర కొచ్చి ఆహార నియమాలు ఎందుకు వదులుకోవాలి. మీరు గిన్నెలు మూతలు బాకు గంటెలు బియ్యం, చక్కెర, కాఫీ పొడి తెచ్చుకొని ఇక్కడ నా రూములో వంట చేసుకోవచ్చు. స్టౌవ్వు నేనిస్తా, కిరోసిన్ ఇక్కడ లీటరు ఇరవైరూపాయలు. లేకుంటే అక్కడ నుండి తెచ్చుకోండి.

ప్రయాణంలో ఆహారం ఇంటినుండి పెరుగన్నమో, చపాతీలో తెచ్చుకుంటే సరి. గత 26 సం|| నుండి నేను నా స్టౌవ్వు, గిన్నెలు, బియ్యము, కిరోసిన్ ప్రయాణాలు కొరకు మోసేవాణ్ణి. చిత్తూరుకు స్పాట్ వేల్యుయేషన్ కు పోయినా సరే తీసుకపోయ్యేవాణ్ణి. అక్కడ నేనొక వింత జంతువుగా కనబడేవాణ్ణి ఇతర టీచర్లకు.

శ్రీ మాష్టారు ఒక మాట చెప్పారు. ఏమని.

నీ బ్రతుకు నీవు బ్రతుకు. ఇతరులు ఏమనుకుంటారో నని అందరిలాగ ఉండప్రయత్నించకు. అందరు టీచర్ల మధ్య చక్కగా వండుకు తినేవాణ్ణి. ఎలక్షన్ డ్యూటీకి పోతే ఎట్లా? అక్కడా అంతే.
ఇతరులతో మనకేమిటి పని -

గనుక సద్గురువు అనబడు పురుష సింహము ఎడల అచంచలమైన, స్వచ్ఛమైన, పరిపూర్ణమైన విశ్వాసమొక్కటే మనలోని అహంకారము అనబడు మదించిన ఏనుగును లొంగతీయగలదంటారు శ్రీ మాష్టారు. ఈ మాట ఎక్కడన్నారో ఏ సందర్భంలో అన్నారో నాకు వ్రాయండి.

**<u>భగవంతుని పై ఆధారపడే మరో మార్గం– శరణాగతి – సర్వ ప్రేరణాధికారి– అన్న ఎరుక</u>**

గొలగమూడి


27-7-05

డియర్ సాయి!

టోటల్ సరెండర్.

సంపూర్ణ శరణాగతి అంటే ఎలా ఉండాలా అనేది శ్రీ మాస్టారి ఆచరణ మనం బాగా యోచించి తెలుసుకోవాలి. విద్యానగర్ గలాటా ల కారణంగా వారు అక్కడ ఉంటే మాస్టర్ గారిని కొట్టాలని ధనుంజయ బంధువర్గము, ఆయన మీద ఈగ వాలితే కొన్ని తలలు ఎగిరిపోతాయి అని కాలేజీ స్టూడెంట్స్ శ్రీ మాస్టర్ ఇంటి సమీపాన చుట్టూ ఇండ్లలో కాళ్ల వేళ్ల పదింటికి 4or 5 students బిచ్చువ, కత్తులు, కర్రలు మారణాయుధాలతో రెడీగా ఉన్నారు. అట్టి సమయములో శరత్బాబు శ్రీ మాస్టార్ని పర్మినెంట్ గా ఒంగోలులో ఉంచుకోవాలని ఉద్దేశంతో కారు తెచ్చి మాస్టారు ఇంటి ముందు పెట్టి రెండు రోజులు మీరు విద్యానగర్ వదిలి వెళ్ళిపోతే తగ్గిపోతుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వేడి తగ్గినాక తిరిగి రావొచ్చు. కారు ఎక్కండి అని ఒక పార్టీ-ధర్మం మన ప్రక్క ఉంది. సాయి మన ప్రక్క ఉన్నాడు. వాళ్లకు భయపడి పారి పోబళ్ళేదు. రమ్మను ఎవడులో చూస్తా వాళ్లంతా అని మరొక పార్టీ-ఈ ఇరువురు పార్టీల మధ్య ఊగిసలాడే మధ్యవర్తులు అటు ఇటు చెప్పలేని వారు మరొక పార్టీ తయారయ్యారు. అట్టి విపత్కర భయానికి పరిస్థితిలో సంపూర్ణ శరణాగతి చెందిన మహనీయమూర్తి అయినా శ్రీ మాస్టారు చెప్పారు. మీరంతా ఒక అరగంట ఇక్కడి నుండి వెళ్ళిపోయి తిరిగి రండి. నేను సాయి ని అడిగి చెప్తాను అని వారిని రూమ్ నుండి పంపేసి ఒక అగరువత్తి వెలిగించి సాయికి సమర్పించి మామూలు గళ్ళ లుంగీబన్నీనుతో కూర్చొని (సత్సంగ రూములో) బాబా నాకు పోవాలని లేదు. ఉండాలని లేదు. మీరు ఉండమంటే ఇక్కడే ఉంటా పొమ్మంటే ఇకనుండి వెళ్లిపోతా. అరగంటలో గా ఈ రూములోకి మొదట ఎవరు ప్రవేశించి ఏ సలహా ఇస్తారు దానిని ఆచరిస్తాను. ఎవరి ద్వారా పలుకుతారు మీ అభిప్రాయం తెలపండి అని కూర్చున్నారు. వారి ఆంతర్యంలో విద్యానగర్ వాళ్లే ఏదో ఒక పార్టీ వారు వచ్చి ఏదో సలహా ఇస్తారు అని అనుకున్నారట. కానీ ఊరికి కొత్త ఆయన అనంతపురం రావడం వస్తూనే వాకిట్లో నుండి "సార్ ఎక్కడికో వెళ్లేట్లున్నారు ఈ పూలు పండ్లు తీసుకొని పోండి" అని అన్నారు. ఆ తర్వాత మాస్టార్ అన్న మాటలు నీకు తెలుసుకదా బస్సులో ఎవరితో మాట్లాడావు, బస్టాండ్ లో ఎవరితో మాట్లాడారు, నేను ఎవరితో మాట్లాడలేదు సార్. అయితే కొత్త వాడివి కదా ఈ గ్రామానికి ఎవరితో మాట్లాడుకుంటే నాఇల్లు నీకు ఎలా తెలిసింది? లేదు సార్ బస్టాండ్లో ఫలానా ఇంగ్లీషు లెక్చరర్ భరద్వాజ గారి ఇల్లు ఎక్కడ అని మాత్రం అడిగాను. వాళ్లు ఈ రోడ్డుని పో కుడివైపు చివరి ఇల్లు. ఇంటి ముందు బావి ఉంది. ఆ ఇంటి అవతల ఇండ్లు లేవు అని చెప్పారు. ఇక్కడకు వస్తే ఎదురుగా మీరున్నారు అన్నాడు. అయితే వాకిట్లోకి వస్తూనే మీరెక్కడ కో పోయేటట్లు ఉన్నారు ఇది తీసుకుని వెళ్ళండి అని పండ్లు పూలు చూపారే నేను ఎక్కడికైనా పోయేటట్లు ఉన్నారని మీకు ఎలా తెలిసింది? అని అడిగారు. Very Sorry sir (వెరీ సారీ సార్) నాకు ఊరు కాలా అనిపించి అలా అనేశాను అంతేగాని మీరు పోతున్నారని నాకు ఎవరూ చెప్పలేదు అన్నాడు. సరే ఇదే బాబా సంకేతమని కారు వస్తే దానిలో చొక్కా వేసుకుని వెళ్లిపోయారు.

ఇక్కడ సంపూర్ణ శరణాగతి ఎలా ఉందో నీవు యోచించు. వారు వెళ్లేందుకు సిద్ధమే కానీ బాబా ఆ దేశానికి ఎదురుచూశారు. వారు ఆజ్ఞాపించినట్లు కారు ఎక్కుతున్నారు. వెంకటగిరి వెళ్లి సత్సంగాలు చేస్తూ ఒంగోలు పోతున్నాడు కానీ

ఓ బాబా నీవే నన్ను ఎక్కడికైనా నీ యోగశక్తితో తీసుకుపో లేకుంటే నీ యోగశక్తితో ఈ గరాటాలు లేకుండా చేయమని అడగలేదు. నీవు ఆదేశిస్తే నేను కదిలి పోతాను అందుకు రెడీ. కదిలి పోయేందుకు రెడీ. (ఇక్కడ) అక్కడినుండి నేను కథలను నీ యోగశక్తితో నన్ను తీసుకు పో అనలేదు. నీవేమి చేస్తున్నావు. నేను టెన్షన్ మానను, చదవలేను ,నీ యోగశక్తితో నన్ను నడుపు అంటున్నావు. అది పద్ధతి కాదు ప్రయత్నం మనం చేయాలి. శక్తినంతా వినియోగించి కృషి చేయాలి. ఒక్క అడుగు మనలను వేయమంటారు బాబా. అప్పుడు తాను పది అడుగులు మనవైపు వేస్తారట. మనం ఒక్క అడుగైనా వేయి లేకుంటే, ఒక్క అడుగు వేసే తీవ్ర ప్రయత్నమైనా చేయాలట. హృదయపూర్వక ప్రయత్నం చేయి అంటారు. అప్పుడు నేను నా హస్తం అంటే అదృశ్యహస్తం ఇచ్చి నిన్ను రక్షిస్తాను, నడిపిస్తాను అంటారు కనుక మన వైపు నుండి తీవ్రాతి తీవ్రమైన చదివే ప్రయత్నం ఉండాలంటారు. అంతా నీవు నడుపు అని పుస్తకాలు ముందేసి కూర్చోవడం తప్పు. నీ డ్యూటీ నీవు సంపూర్ణంగా చెయ్యి శక్తినంతా వినియోగించి చెయ్యి. నా సహాయం వస్తుంది. దైవసహాయం ఎవరికి వస్తుంది? కష్టపడే వానికి వస్తుంది. చెట్టునీడ నుండి దైవమా నా బండి బురదలో

ఇరుక్కుంది సహాయం చేయమంటే చెయ్యనే చేయడు సహాయం. సంపూర్ణ హృదయపూర్వక ప్రయత్నం చెయ్యాలి. భావాలు మట్టిగడ్డలు మానేయ్.

మీ

పె. సుబ్బరామయ్య.

**అడగకనే వచ్చే భగవత్ సందేశం– సహాయం) తోడు – (దానికి మార్గము :**

గొలగమూడి

5-82005-

పూజ్య గురు బంధువులైన శ్రీమతి లక్ష్మక్కగారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

అమ్మ మనం ఏదైనా చెయ్యాలన్నా చేయలేము .చేయలేకుండా ఉండాలన్నా ఉండలేము. ఉదాహరణకు నా కొమార్తె అప్పుడు రైల్వేలో షోలాపూర్ ప్రక్కన హుటిగీ అనే స్టేషన్ లో ఫార్మసిస్టుగా పనిచేస్తుంది .అప్పుడే స్టేట్ బ్యాంకులో ఉద్యోగానికి ట్రైనింగ్ కు తిరుపతి రమ్మని ఆర్డరు వచ్చింది .రైల్వే పెద్ద సంస్థ అని ,స్టేట్ బ్యాంకు చిన్న సంస్థ అని , స్టేట్ బ్యాంకు లో చేర్చేందుకు నాకిష్టం లేక ఆ ఆర్డరు కాగితం ఆమెకు పంపలేదు .భగవంతుని నిర్ణయం ఆమెను బ్యాంకులో ఉద్యోగం చేయించాలని ,గనుక ఆమె పనిచేసే గ్రామంలో ఆ ముందటి రోజు డాక్టరును చంప ప్రయత్నం చేసారు .ఆ రోజు డాక్టరు లేకుండా ఉంటే మా అమ్మాయికి ఆ మర్యాద జరిగి ఉండేదే .అందుకని తెల్లవారి సామాను సర్దుకుని ఇంటికి రాబోతుంది .అదే సమయంలో నేను షిరిడీ పోవాలనే ప్రేరేపణ పెట్టి బ్యాంక్ ఆర్డరు ఊరక చూపెట్టాలని తీసుకుపోయ్యాను. షిరిడీ పొయ్యే మార్గంలో హుటిగీ కనుక అక్కడ దిగి ఆమెను చూచి షిరిడీ పోవాలని దిగాను .ఆమె సామాను సర్దుకుని రెడీగా వచ్చేందుకు సిద్ధంగా ఉంది. విషయం తెలుసుకుని షిరిడీ ప్రయాణం మానుకుని తెల్లవారి 10 గం .లకు తిరుపతి ట్రైనింగ్ లో చేర్చాలని,వెంటనే హుటిగీ నుండి తిరుపతి వచ్చి ట్రైనింగ్ లో చేర్చాను. నా షిరిడీ ప్రయాణం పోయింది .


నేననుకొన్న షిరిడీ యాత్ర సాగలేదు. భగవంతుని నిర్ణయానుసారం ఆమె స్టేట్ బ్యాంకులో ఉద్యోగం అయింది. బ్యాంకు ఉద్యోగినే వివాహమాడి నెల్లూరులో కాపురమున్నారు.

***మనం ఒక పని చేసేందుకు ,చేయకుండా ఉండేందుకు స్వేచ్ఛలేనివారము .భగవంతుని చేతిలో ఉపకరణాలము మాత్రమే .ఇది తెలిసి దేనికీ చింత చేయకుండా హాయిగా నీ ఇష్టమొచ్చినట్లు నడుపు తండ్రీ అంటూ సంతోషంగా ఉంటే ఈ నాటకరంగం లో మన పాత్ర బాగా నటించినవారమవుతాము .*** అట్లాగాక అంతా నేనే చేస్తున్నాను ,పిల్లలను చెడగొడుతున్నాను అనుకోవడం అవివేకం . చెడగొట్టడం ,బాగుపరచడం మన చేతిలో ఏమీలేదు. మా అన్నను చదువు కొరకు నెల్లూరులో మా మేనత్తగారింట్లో ఉంచితే బీడీలు త్రాగేది నేర్చుకుని సాయిబులతో కుస్తీలు పట్టేది నేర్చుకొని చెప్పకుండా ఇంటికి వచ్చేసాడు. ఇక నన్ను చదువుకే నెల్లూరు పంపకూడదనుకొన్నారు .కాని రెండురోజులు పూర్తి నిరాహారదీక్ష చేసి చదువు కొరకు నెల్లూరు వెళ్లి Ed.B,.Sc.B అయ్యాను. మనము ఏదీ చేయలేము ,చేయకుండా ఉండలేము అంతా దైవమే చేస్తున్నాడు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో,

పెసల సుబ్బరామయ్య


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

---

గొలగమూడి

2-8-05

డియర్ సాయి!

నిన్న శరణాగతిని గూర్చి శ్రీ రమణ మహర్షి గారి వాక్యం వ్రాసి. ఇందులో శ్రీ మాధవ దాసుగారి ఆచరణ ఎంత గొప్పగా ఉందో గమనించాలి. శ్రీ మాధవ దాసుగారు మరియు వారి గురువుగారు యమునానదీ తీరాన ఘోరారణ్యములో పోతున్నారు. గురువుగారు నడవ లేనప్పుడు శ్రీ మాధవ దాసుగారు వారిని తన భుజాన ఎత్తుకుని నడిచి పోతున్నాడు. ఒక చోట గురువుగారు తనకు దాహం అధికంగా ఉన్నదనియు తనను ఒక చెట్టు నీడన దించి తాగేందుకు నీరు తెమ్మని మాధవ్ దాసును అడుగుతాడు. అప్పుడు మాధవ దాసుగారి స్థానంలో నేను ఉంటే-ఓ గురువు గారు ఈ ఘోరారణ్యములో నీరు ఎక్కడుందో తెలియదు. నా కాళ్లకు చెప్పులు లేవు. కనుక దయచేసి కొంత సేపు ఓపిక పట్టండి. ప్రక్క గ్రామానికి చేరి తాగుదాము. నాపైన ఎక్కండి మోసుకు పోతాను ,అని సలహా ఇచ్చే వాడిని. కానీ మాధవ దాసు గురువుగారి మాటకు ఎదురు చెప్పని ఉత్తమ శిష్యుడు. వెంటనే చెంబు తీసుకుని నీటి కొరకు ఆ ఘోరారణ్యములో వెతుకుతూ వెళుతాడు. నీటి కొరకు వెతికి వెతికి వేసారి దారితప్పి చాలా తీవ్రంగా బాధ పడుతున్నాడు. అలాంటప్పుడు తన గురువుగారి హంసరూపములో ఆకాశమున వచ్చి మాదవదాసుకు ఎండ తగలకుండా గొడుగువలె ఆ హంసలు నీడనిచ్చి నీరు చూపుతాయి. హంసలు మనుష్య భాషను అర్థం చేసుకుని మనుష్యభాషలో మాట్లాడుతాయి. ఇదంతా మాధవ దాసు గురువు మాటకు ఎదురు చెప్పకుండా నీటి కొరకు ప్రయత్నము కాదు తీవ్రాతితీవ్ర ప్రయత్నం చేసినందున జరిగింది. అలాంటి ప్రయత్నమే చేయకుంటే కథ అడ్డం తిరిగి ఉండేదే. ఈ కథను చదివి వినిపించుకోవడం ద్వారా శ్రీ వెంకయ్య స్వామి వారు మనకు శిష్యుడంటే ఎలా ప్రవర్తించాలా అనేదాన్ని బోధిస్తున్నారు. ఈ బోధను జన్మ సంస్కారము గల రోశిరెడ్డి ఆచరించి చూపారు. తనకు కళ్ళు కనపడని చివరి దశలో కూడా ఆహారం తీసుకోనందున బలహీనంగా చాలా బలహీనంగా ఉండే దశలో కూడా శ్రీ స్వామివారి ఆజ్ఞమేరకు నిత్యం బిక్ష చేయడమే కార్యం నెరవేర్చాలని తీవ్ర ప్రయత్నం చేశాడు. గనుకనే దీక్షా టయానికి స్వల్పంగా చూపు వచ్చి కొండంత బలం వచ్చేది. దీక్ష నుంచి ఆశ్రమం చేరగానే చూపు పోయి బలం పోయి పడుకునేవాడు. అదే గురు మహిమ. కనుక గురువు గారి ఆజ్ఞను పాటించి తీవ్రాతితీవ్ర ప్రయత్నం చేయడమే మన కర్తవ్యం. మిగిలినదంతా వారి దయ. శ్రీ స్వామి వారి కృప సదా మీకు ఉండాలని ప్రార్థిస్తూ,


మీ

పె. సుబ్బరామయ్య.

విజయ దశమి సందేశం– నిజమైన సాంగత్యం :



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

అమ్మా! ఈ రోజు విజయదశమి, శ్రీ మాష్టారుగారికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు. రోజుకంటే పదినిమిషాలు ముందుగానే ధ్యానానికి కూర్చున్నాను. ఎంత చిత్రమో చూడండి, నిత్యం ధ్యానంలో మాష్టారి రూపాన్ని ధారణ చేస్తూ హాయిగా కూర్చునే వాణ్ణి. ఈ రోజు నాకు తెలియకుండానే సాయి రూపం ధారణ చేస్తూ కూర్చున్నాను. పదినిమిషాల తరువాత ఈ రోజు విజయదశమి, బాబా సమాధిపొందిన పుణ్యదినం. నాకు తెలియకుండా ఆ మహనీయమూర్తి రూపాన్ని ధ్యానించేటట్లు చేశారు అని తెలిసింది. అన్నీ నదులూ సముద్రంలో కలసి అది సముద్రమే అయినా ఆ మహనీయులు మాత్రం మన భావన స్థితిని బట్టి అనుగ్రహిస్తున్నారని ఋజువు చేస్తున్నారు.

ధ్యానంలో మాష్టార్, వారి సంభాషణ రీల్ తిరగబొచ్చింది.

మాగ్రామంలో రామామందిరంలో సత్సంగం చేయమని పదే పదే చెపుతున్నారు. సార్ నాకు పుస్తకజ్ఞానం లేదు. దానికి తోడు తెలిసింది ఆచరించలేను. సత్సంగం చేయలేను సార్ అంటే వారన్నారు. ఆచరించగలిగితే సత్సంగం ఎందుకు. అందరినీ అనుగ్రహించడమే అలా అనుగ్రహించేందుకు ఆచరణ, ఆచరణ కొరకు సత్సంగం ఎంతో అవసరం. నీవు ఒక్కడివే పారాయణ చేసేటప్పటికంటే పదిమంది ఎదుట బాబాలీలలు చెప్పుకునేటప్పుడు నీ హృదయానికి నీవే ఘాటుగా సుత్తి దెబ్బ కొట్టుకోవడం జరుగుతుంది. ఒక్కడివే పారాయణ చేస్తుంటే అంత తీవ్రంగా దెబ్బతగలదు. దెబ్బ తీవ్రంగా తగలనిదే మన సంస్కారాలు మారవు. గనుక మనకు ఆచరణ కుదరాలంటే సత్సంగం చచ్చినదాకా చేయవలసిందే. "అందరూ అంతేనా సాయి అని అనక ముందే మాష్టారు అందుకున్నారు శ్రీ సాయి, శ్రీ స్వామి. శ్రీ స్వామి సమర్థులతో మనం పోల్చుకోకూడదు. నేను చేస్తున్నది కూడా అదే. విద్యానగర్ రాగానే బాబాను ప్రార్థించింది సత్సంగం కొరకే.

ఇక పుస్తక జ్ఞానం లేదంటావా - అది నీవు ఎన్ని పుస్తకాలు చదివినా రాదు. సాయినాథుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది. సత్సంగం చేసి చూస్తే నీకే తెలుస్తుంది అన్నారు. అది అక్షరాల నిజం.

ఈ సంభాషణంతా పూర్తయినదాకా అదే ధ్యానం అయింది. అయితే రోజు కంటే అప్రయత్నంగా మాష్టరే మానసికంగా సంభాషించగలగడం ఈ విజయదశమికే ఒక గొప్ప కానుక నాకు దొరికినట్లుంది.

"శ్రీ సాయినాథుల అనుగ్రహంతో సర్వం సిద్ధిస్తుంది" ఇది నూటికి నూరుపాళ్ళు సత్యం.

గుడ్డిగా మనం వారి మాట పాటించడమొక్కటే కర్తవ్యం. వారి మాట వినకుండా నేనెన్ని నెలలు వృధాచేశానో (అంటే సత్సంగం చేయలేదు).

"మీరున్న చోట సత్సంగం చేయండి నాకు లక్షలిచ్చినట్లు" అన్న వారి వాక్యం ఆచరించ బట్టే.

1. ఆయాసం బాధనుండి బయట పడ్డాను
2. చీకు చింతా లేకుండా తృప్తిగా ఉండగలుగుతున్నాను.

ఈ విజయదశమి సందర్భంగా శ్రీ మాష్టారు ఈ లెటరు వ్రాస్తూ మరికొంత సేపు తలుచుకోగలుగుచున్నాను. మీ కాలం వ్యర్థం చేశానేమో క్షమించండి.

నమస్తే

పె.సుబ్బరామయ్య.

## నాటికి –నేటికి పిలిచిన పలికే దైవం –శ్రీ సుబ్బరామయ్య సార్

గొలగమూడి స్కూల్ హెడ్ మాస్టర్ గా వచ్చిన కోటేశ్వరరావు గారు, తన ఉద్యోగ విధి నిర్వర్తిస్తూనే సార్ శారిరికంగా అశ్వస్తంగా ఉన్న చివరి సమయంలో రోజు శ్రద్ధ గా ఉదయం వచ్చి పక్క మర్చి దంత ధావనం, సాయంత్రం స్నానం నిష్ఠ గా చేయించే వారు. వీరు ఒక పర్యాయం సార్ ను నేను ఎలా ఉండాలి అంటే “కొద్దిగా మాట్లాడు, ఎక్కువ పని చేయి” అన్నారు. అల్లానే ఆచరణలో నడచుకునే వారు. సార్ తమ శరీరం చాలించటానికి ఒక వారం ముందర గురువారం సాయంత్రం స్నానం చేయించిన తర్వాత కోటేశ్వరరావు గారి తో మాట్లాడుతూ “వారం తర్వాత ఉండను” అని మరోసారి “వారం తర్వాత ఉండను” అని చెప్పి కోటి గారితో “ఎవరితోను చెప్పవద్దు “అని అన్నారు. కోటి గారికి సార్ అన్న మాటలు పూర్తిగా అర్థం కాలేదు. సార్ చెప్పవద్దు అన్నారు

కాబట్టి ఎవ్వరితోను చెప్పలేదు. ఆ రోజు రాత్రి కలలో ఒక దివ్య దర్శనం అయ్యింది. శ్రీ సార్ వాళ్ళ ఇంటి వద్ద ఎందరో గుమ్ముగూడి ఉన్నారు. షామియానాలు వేసి ఉన్నాయ్. సార్ వాళ్ళ ఇంటి దగ్గరకు అందరిని తోసుకుంటూ వెళుతుంటే కొందరు అక్కడ ఏడుస్తూ ఉన్నారు. లోపల చుస్తే సార్ కూర్చొని నవ్వుతూ వీళ్ళంతా పిచ్చి వాళ్ళు. ఏమిటి వీళ్ళు అందరు ఏడుస్తున్నారు ? నేనెక్కడి పోయాను. ఇక్కడే ఉన్నాను కదా అంటున్నారు. కల మెలుకువ వచ్చింది. మరు రోజు ఉదయం బయలుదేరి కోటేశ్వరరావు గారు వారి బంధువుల ఇంటికి వెళ్ళవలసి రావటం తో వెళ్లారు. వారం గడిచింది. శుక్రవారం రోజు ఉదయమే సార్ చెప్పినది ఏమవుతుందో చూడాలనే ఉత్సుకతతో గొలగమూడి బయలుదేరుతుండగా వేంకటేశ్వర్లు వద్ద నుండి సార్ కు బాగులేదని ఫోన్ వచ్చింది. వెళ్లి చుస్తే సార్ చెప్పినట్లే సార్ శరీరం చాలించారు అని తెలిసింది. పూర్తి స్పృహతో, ఎరుకతో సార్ తనువు చాలించారు అనటానికి ఇది ఒక నిదర్శనం.

సార్ చివరి రోజుల్లో సంవత్సరం పైగా కోటి గారు సార్ కు స్నానం చేయించే వారు. సమాధి అనంతరం కూడా రోజు అభిషేకానికి ఉదయ హారతికి వచ్చి సార్ ను సేవించు కొంటున్నారు. ఈ మధ్య జరిగిన ఈ క్రింది అద్భుతమైన అనుభవం సార్ ఇప్పటికి శ్రద్ధతో వారి సమాధిని సేవించే వారిపై తన దృష్టి అంతకంటే ఎక్కువగా నిలుపుతారని తెలుపుతోంది.

2018 మే లో ఒకరోజు నారాయణకి సార్ కలలో కనపడ్డారు. స్వప్న వృత్తాంతం

సార్ : “వాడు వారం రోజులు నుండి రావట్లేదు. నాకు తెలుసు ఎందుకు రావట్లేదో “

నారాయణ : ఎవరు సార్?

సార్ : “వాడేరా ఒళ్ళు తుడుస్తాడు కదరా వాడే. నువ్వు అయినా రావచ్చు కదా” అన్నారు.

ఒంగోలు నుండి నారాయణ వెంటనే బయలుదేరి సార్ సమాధి దర్శనం చేసుకున్నాడు. ఎప్పుడు ఉదయం అక్కడ ఉండే కోటేశ్వరరావు గారు లేక పోయేటప్పటికి, సార్ తో స్వప్నం లో జరిగిన సంభాషణ అర్థమై కోటేశ్వరరావుకి ఫోన్ చేసి “ఏం సార్ దగ్గరకు రావట్లేదు?” అని అడిగితే కోటేశ్వరరావు “వారం క్రితం కుడి చేయి భుజం పట్టేసింది నారాయణ! మందులు వాడుతున్న తగ్గట్లేదు’ అని చెప్పారు. నారాయణ తనకు జరిగిన స్వప్న వృత్తాంతం చెప్పాడు. వెంటనే నొప్పి అయినా సార్ అభిషేక సేవకు వెళ్ళటం మరలా మొదలు పెట్టారు. మూడవ రోజుకు ఏ మందులూ లేకుండా నొప్పి తగ్గిపోయింది. అంటే సార్ నిర్నిద్రులై ఎవరు సేవ చేస్తున్నారు, వారు ఏమారుతున్నారు అని ఇప్పటికి మన progress చూడటమే కాక తన ప్రత్యేక పద్దతిలో సరి చేసి సేవా భాగ్యం కల్గిస్తూ, ఆ సేవ ద్వారా అన్ని ఇబ్బందులు తొలగిస్తామని తెలియచేస్తున్నారు.

సాయి మాస్టర్ సేవట్రుస్ట్ కార్యక్రమాలు ఏవి చేసేటప్పుడైన శ్రీ సార్ కు ముఖతా నివేదించుకొని ఆశీస్సులు అడిగి సార్ శుభాశీస్సులు వాచా ఇచ్చిన తరువాతనే మొదలు పెట్టడం సాయి మాస్టర్ ముఖ్య నిర్వాహకులైన వేణుగోపాల్ గారికి అలవాటు.


సార్ మొదటి ఆరాధనకు (జూన్ 9, 2018) ఇంకా కొన్ని రోజులు ఉంది. ఆరాధన కార్యక్రమాలు ఎలా జరుగుతాయని వేణుగోపాల్ గారు ఉద్విగ్నతగా ఉన్నారు. సార్ కు నివేదించు కొంటున్నా సార్ మాటగా శుభాశీస్సులు పొందలేము కదా అని వెలితిగా ఉన్నారు. ఒకరోజు ఉదయం స్నానం చేస్తుంటే భౌతికంగా ఉన్నప్పటి సార్ మాటగా హృదయానికి చాలా స్పష్టంగా “అంతా బాగా జరుగుతుంది” అని వినపడింది. అంతే వెంటనే వేణుగోపాల్ గారి కి మనస్సు ప్రసన్నం అయ్యింది. అలానే అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగాయి. కానీ కార్యక్రమాలు బాగా జరిగాయి అని మనం ఎలా నిర్ణయిస్తాము? కొన్ని గుర్తులు:

- సాయి, వేణుగారు, ప్రసాద్ లు శ్రీ వెంకయ్యస్వామి ని, సార్ ని ప్రార్థిస్తూ "మీకు తృప్తికరంగా ఈ ఆరాధన జరిగేటట్లు చూడండి" అని స్వామి ధునికి టెంకాయ సమర్పించారు. (ఈ విషయం తెలపకుండా చేసినవారూ ఉంటారు)
- ఆరాధనలో అందరూ తమ వీలును బట్టి ఒకటి, రెండు రోజులు ముందర వచ్చి తమ ఇంటిలో పనిలాగా సేవ చేసుకోగలిగారు
- సార్ సత్సంగం, పూజ, సార్ తో పాటు సార్ కట్టించిన భవనాల సందర్శనం, భజన, సార్ యొక్క వీడియోలు మొదలైన కార్యక్రమాలలో అందరికీ సార్ తో ఉన్నామనే భావన కలిగింది.
- సార్ గొప్పదనం గూర్చి తరచు వచ్చే వారికీ కూడా తెలియని క్రొత్త విషయాలు తెలిశాయి.

వేణుగోపాల్ గారి తమ్ముడు నారాయణతో మార్చి 2018లో మాట్లాడుతూ 'సర్లే సార్ ఆరాధనకు వస్తాలే' అని చెప్పాడు. తర్వాత మర్చిపోయాడు. జూన్ 8 వ తారీఖున అతని కలలో సార్ కనపడి "ఆరాధనకు వస్తానని మాట ఇచ్చి మర్చిపోయావే" అని హెచ్చరించారు. ఆరాధనకు వచ్చి అతను సార్ దర్శనం చేసుకున్నాడు.

ఈ లీలలు బట్టి సార్ అన్నివేళలా అన్నిటినీ గమనిస్తున్నారనీ, అంతేగాకుండా మనల్ని సరైన మార్గంలో నడిపిస్తున్నారని తెలుస్తోంది! **సార్ నిత్యసత్యులు.**

- సార్ అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ మన వెన్నంటే ఉన్నారని, మన తప్పులు సరిదిద్దుతూ ఉంటారని తెలిపే ఒక సంఘటన శ్రీ రామకృష్ణ భట్టు ఇలా చెబుతున్నారు: 2018 ఫిబ్రవరిలో సార్ వ్రాసిన లెటర్స్ 3 పేజీలు నగేష్ నాకు ఇచ్చి టైపు చేసి పెట్టమన్నాడు. నేను ఒప్పుకుని చెప్పిన తేది తర్వాత కూడా ఆ పని పూర్తి చేయలేదు. ఆ రోజు రాత్రి కలలో నా సగం మీసం తీసేసినట్లున్న నా ముఖం అద్దంలో రెండు సార్లు చూపించారు. దాంతో సార్ చేసిన హెచ్చరిక అర్థమై, మరురోజు వెంటనే ఆ టైపింగ్ పని పూర్తి చేసి పంపించాను.
- దమ్మపేట వాస్తవ్యులు దారా నాగేశ్వరరావు గారు గొలగమూడిలో ఉన్న ప్రతిరోజూ ఉదయం 4 గంటలకు స్వామి సమాధి మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఒక ఆదివారం ఉదయం నిద్ర లేచినా మందిరంలో ప్రదక్షిణలు చేయనీయకుండా గేట్లు వేసి ఉంటారని పడుకునే ఉన్నారు. ఆయనకు కలలో తిరుపతయ్య గారు కనపడి ఆయనతో టైం అయ్యింది. వెళ్లి ప్రదక్షిణలు చేయండి అని చెపుతున్నాడు. దానికి ప్రత్యుత్తరంగా నాగేశ్వరరావుగారు ఇవాళ ఆదివారం. గేట్లు వేసుంటాయి అని చెప్పారు. అంతలోనే సార్ శ్రీ సాయి మాస్టర్ నిలయం లోపల నుండి వస్తూ నాగేశ్వరరావుగారితో "ఏం అక్కడ చెయ్య లేకపోతే ఇక్కడ చేయొచ్చు కదా!" అని సార్ సమాధిని చూపెట్టారు. నాగేశ్వరరావుగారు వెంటనే లేచి సార్ సమాధికి ప్రదక్షిణలు చేసారు. ఈ లీల ద్వారా సార్ అందరి హృదయాలలో ఉండి వారు చేసే పనులు సాక్షిగా చూస్తున్నారని, ఏదైనా తప్పు చేయబోతుంటే అదీ ముఖ్యంగా ఒప్పుకున్న పని చేయకపోతే సరి దిద్దుతున్నారు. అంతేగాకుండా స్వామి సమాధి దగ్గర ప్రదక్షిణలు చేయలేకపోతే తమ సమాధికి చేయమని చెప్పటం ద్వారా మన కొక పవిత్ర ప్రదేశాన్ని చూపెట్టి మన సాధనాలు చేసుకోమంటున్నారు.
- సార్ తమ దగ్గర ఉన్న భక్తులను ప్రోత్సహించి మహనీయుల లీలలను సేకరింపచేసి ముద్రించేవారు. ముద్రించే ముందర సార్ గ్రంధస్థం చేసి ఎలా వ్రాయాలి, ఏ విషయాలను ఎక్కువ ప్రస్తావించాలి అనేది చెపుతూ ప్రూఫ్ రీడింగ్ చేస్తారు. శ్రీ శ్రీ శ్రీ దర్గాస్వామి భక్తుల లీలలను ప్రసాద్ చేత సార్ సంకలనం చేయించారు. రెండవ ముద్రణకు ముందరే సార్ మహా సమాధి చెందారు. ముద్రణకై శ్రీ దర్గాస్వామి ఆశీస్సులు కోసం వెడుతున్నానని ప్రసాద్ వేణు గోపాల్ గారికి చెపితే ఆయన "ఒక కాపీ పుస్తక రూపంలో ప్రింట్ చేయించి స్వామి ఆశీస్సులు తీసుకో" మన్నారు. ఆ రోజు రాత్రి ప్రసాద్ కి కలలో సార్ వారింటి పెరట్లో ఉన్నారు. ప్రసాద్ ఏదో పని మీద ఇంటి ముందరకు వస్తూ "అరెరే సార్ కి ప్రూఫ్ రీడింగ్ చేయమని బుక్ ఇస్తే బాగుంటుందని, వెళ్లి బుక్ ఇచ్చాడు". తర్వాత రోజు ఉదయం నిద్ర లేచిన తర్వాత తెలిసింది ఏమిటయ్యా అంటే ప్రతిసారి సార్ అనుమతి, ఆశీస్సులకై ఒక కాపీ ప్రూఫ్ రీడింగ్ కు మొదట ఇవ్వటం అలవాటు. కానీ ప్రసాద్ సార్ సమాధి అయ్యారు అనుకుంటున్నాడు కానీ ఆయన నిత్యసత్యులనే విషయం మరచిపోయినా సార్ అనంత కరుణతో గుర్తు






చేసారు. ప్రసాద్ అలానే ఒక కాపీ సార్ సమాధి దగ్గర పెట్టి విన్నవించాడు. సార్ దయ వలన దర్గాస్వామి ఆశీస్సులు కూడా లభించి ఆ గ్రంథం ముద్రితమైనది. కొసమెరుపు ఏమిటంటే దర్గాస్వామి కొన్ని రోజులు పాటు ఆ గ్రంధాన్ని ప్రతిరోజు తమ సన్నిధిలో కొంతసేపు ఉన్న భక్తుల చేత చదివించి వినిపించుకున్నారు.

ఈ లీలల ద్వారా సార్ మనల్ని నిరంతరం గమనిస్తుండటమే గాక సరైన మార్గంలో నడిపిస్తున్నారు. ఇంతటి మహనీయుడు మన చెంతనే ఉండగా మన జీవితాల్ని ఆయనకి అర్పించి, అన్నివేళలా అయన మీద ఆధారపడి, నిర్భయంగా గురు కృప కై (అత్మజ్ఞానానికై) కృషి చేసి కృతకృత్యులవ్వాలని సార్ బోధిస్తున్నట్లున్నది.


**ఇలా పిలవకనే మరియు పిలిచిన పలికే శ్రీ సద్గురు రుపాలైన శ్రీ సార్, మాష్టారు, స్వామి, సాయి మన నుండి కోరే దేమిటి ? వీరి అండ ఎప్పుడు మనకు ఉండటానికి, నిరంతరం వారి రక్షణలో మనం ఉండటానికి మనము చేయవలసిన దేమిటి ? ఈ గురుపూర్ణిమ నుండి మనం ఇవ్వగలిగిన దక్షిణ ఏమిటని (ఈ పేజి) పై నున్న మహాత్ములు చూస్తున్నారేమో !**

| సమయం మరియు సార్ కు చేసిన సేవ | విశేషాలు | స్మృతులు |
|---|---|---|
| జూలై 15, ఉదయం 5గం|| 30ని||లకు | సార్ కు అభిషేకం | ఉదయాన్నే భక్తులకు అభిషేకం, వస్త్రం, గంధం, పుష్పాలు సమర్పించుకునే సేవలను ప్రసాదించిన శ్రీ సార్  |

| | | |
|---|---|---|
| జులై 15, ఉదయం 6 గం\|\|లకు | సాయి కు ఉదయ ఆరతి |  |
| జులై 15, ఉదయం 6గం\|\| 30ని\|\|లకు | ప్రతి ఆదివారం జరిగే సత్సంగం | “మన జీవితాల్ని మార్చిన సాయి కృప” శీర్షికన జరిగింది సత్సంగం.  |
| జులై 15, ఉదయం 9గం\|\| 30ని\|\|లకు | సాయి కి పూజ | సాయి జీవిత చర్యలను, లీలలను తలచుకుంటూ, వివరించుకుంటూ అందరి భక్తులను కలుపుకుంటూ చైతన్యవంతమైన పూజ. http://saimastersevatrust.org/Speeches/SIR_Birthday2018_Puja.mp3 |
| జులై 15, మధ్యాహ్నం 12గం\|\|లకు | సాయి కు మధ్యాహ్న ఆరతి | సాయి తమ దగ్గరకు వచ్చిన భక్తుల చేత క్రమం తప్పకుండా, సమయ పాలనతో ఆరతులు చేయిస్తారు. |
| జులై 15, సాయంత్రం 6గం\|\| 15ని\|\|లకు | సాయి కు సాయం ఆరతి | |
| జులై 15, రాత్రి 9గం\|\|లకు | సాయి కు పవళింపు ఆరతి | |



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు




శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

సార్ పుట్టిన రోజున చేసిన సత్సంగంలో భక్తులు తమకు సార్ చేసిన మేలును తలచుకుని పులకరించి పోయిన సన్నివేశాలు ఈ క్రింద పాయింటర్లుగా ఇవ్వబడ్డాయి.



Sir పుట్టినరోజు 15-July-2018

మన జీవితాన్ని మార్చిన సార్ కృప

- అమ్ములు
- శిరీష
- దీపలక్ష్మి గారు
- Venkata Krishna
- సాయి
- Venu Sir
- Hyd Venkat
- Venu Collegue
- పవన్
- శివప్రసాద్

అమ్ములు :

శిరీష :

పవన్ :

కోటి సార్ :

June 2018

శివప్రసాద్ : AP GENCO Engg 2011 Volunteer

April 1999

9440144483 (రాజమండ్రి)